**మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు**

భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. భారత మాజీ ప్రధాని, పేరెన్నికగన్న ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ఇక లేరని తెలిసి తీవ్ర విచారానికి గురయ్యానని చంద్రబాబు తెలిపారు. మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతిరూపం అని అభివర్ణించారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు బెయిల్**

బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.5 వేల పూచీకత్తు, ఇద్దరి ష్యూరిటీలతో బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశించింది. ఎర్రోళ్ల శ్రీనివాస్ రిమాండ్‌పై కోర్టులో వాదనలు జరిగాయి. అనంతరం కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది.

సూర్యాపేట | శుక్రవారం | 27-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 315 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

- తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
- ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
- పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

న్యూఢీల్లీ,డిసెంబర్26,(నిజం చెపుతాం) భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్థరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్.

33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్... 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

పరిశ్రమను నెక్స్ట్ లెవల్కు తీసుకెళ్లడమే మా ఉద్దేశం

**నో**

**బెనిఫిట్ షో, టికెట్ల పెంపు ఉండదు**



## తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం

**ముఖ్యమంత్రి రేంత్ రెడ్డి**

### గంజాయి, డ్రగ్స్ తో పాటు సామాజిక అంశాలపైన సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలి

హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెపుతాం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సినీ పెద్దలు భేటీ ముగిసింది. సంధ్య థియేటర్ ఘటనతో సినీ ఇండస్ట్రీ ప్రముఖులు సీఎంతో సమావేశమయ్యారు. రెండు గంటలపాటు సాగిన సమావేశంలో బెనిఫిట్ షో, టికెట్ల పెంపుపై మాట్లాడారు. దీనిపై స్పందించిన సీఎం బెనిఫిట్ షో, టికెట్ల పెంపు ఉండదని తేల్చిచెప్పారు. సినీ ఇండస్ట్రీ నుంచి దిల్ రాజు నేతృత్వంలో 36 మంది సభ్యుల హాజరు కాగా రాఘవేంద్ర రావు, మురళీ మోహన్, దిల్ రాజు, శ్యాంప్రసాద్ రెడ్డి, దగ్గుబాటి సురేష్బాబు, త్రివిక్రమ్, నాగార్జున సమావేశంలో మాట్లాడారు. బెనిఫిట్ షో,టికెట్ పెంపుపై సీఎంతో చర్చించిన ఫలితం లేకుండా పోయింది.సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల మాటలు రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగానే చూసుకున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం కూడా మమ్మల్ని బాగా చూసుకుంటోందన్నారు. దిల్ రాజును %ఖీణజ% చైర్మన్ నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ అద్భుతమైన టూరిస్ట్ స్పాట్లు ఉన్నాయని తెలిపారు. గతంలో చంద్రబాబు చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్లో చేశారని గుర్తుచేశారు.నాగార్జున మాట్లాడుతూ యూనివర్సల్ లెవెల్లో స్టూడియో సెటప్ ఉండాలని తెలిపారు. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటివ్లు ఇస్తేనే.. సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందన్నారు. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలనేది మా కోరిక అన్నారు.మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఎలక్షన్ రిజల్ట్ లాగే సినిమా రిలీజ్ ఫస్ట్ డే ఉంటుందన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించిందని తెలిపారు. సినిమా రిలీజ్లో లో కాంపిటీషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా సినిమా రిలీజ్ ఉండడం వల్ల..ప్రమోషన్ ను విస్తృతంగా చేస్తున్నామని తెలిపారు. నేను శ్యాంప్రసాదొడ్డి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఇండస్ట్రీని చూస్తున్నానని తెలిపారు. హైదరాబాద్ను నెక్స్ట్ లెవెల్కి తీసుకెళ్లాలన్నారు. చిన్న చిన్న విషయాలు పట్టించుకోవద్దని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, హెూం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, సినీ రంగానికి నిర్మాతలు, దర్శకులు, నటులు పాల్గొన్నారు. సినీ పరిశ్రమకు చెందిన సురేష్ బాబు, కేఎల్ నారాయణ, మురళీమోహన్, కే.రాఘవేందర్ రావు, కొరటాల శివ, వెంకటేశ్, నాగార్జున, అల్లు అరవింద్, త్రివిక్రమ్, పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.



## సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఆమోదం

- వచ్చే ఏడాది జనగణనలో కులగణన కూడా చేయాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదన
- సీడబ్ల్యూసీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని సూచన
- నియోజకవర్గాల పెంపులో దక్షిణాదికి నష్టం జరగకుండా చూడాలన్న సీఎం

కర్ణాటక,డిసెంబర్26,(నిజం చెపుతాం) సీడబ్ల్యూసీ (కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ) ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉందని, జనాభా ప్రాతిపదికన జరిగితే కనుక దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల తగ్గుదల ఉంటుందన్నారు. అప్పుడు దక్షిణాది నష్టపోయే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ విషయంపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచన చేయాలన్నారు.

## సినిమా వారిని భయపెట్టి మంచి చేసుకోవాలనుకోవద్దు




### - సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తుంది: హరీష్ రావు

- శ్రీతేజ్‌ను పరామర్శించిన హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు
- శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించారని హరీశ్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెపుతాం) సినిమా వాళ్లను భయపెట్టడం ద్వారా మంచి చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించడం సరికాదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హితవు పలికారు. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో ఉన్న శ్రీతేజ్‌ను హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు.అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ... శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు కిమ్స్ డాక్టర్లు చెప్పారన్నారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు చెప్పారు. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇవ్వాలని కేసీఆర్ చెప్పారని వివరించారు. రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శించారు.

## దేశం దుఃఖిస్తోంది...

**- ప్రధాని నరేంద్ర మోదీ**

- భారతదేశ విశిష్ట నేతల్లో ఒకరంటూ మోదీ ట్వీట్
- దేశ ఆర్థికరంగంపై బలమైన ముద్ర వేశారని కితాబు



న్యూఢీల్లీ,డిసెంబర్26,(నిజం చెపుతాం) భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విశిష్ట నేతల్లో ఒకరైన మన్మోహన్ కన్నుమూయడం పట్ల దేశం దుఃఖిస్తోంది అంటూ మోదీ ట్వీట్ చేశారు. నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి ఎంతో ఎత్తుకు ఎదిగిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారని మోదీ కొనియాడారు. ఆర్థిక మంత్రి సహా, వివిధ హెూదాల్లో పనిచేశారని, అనేక ఏళ్లుగా మన దేశ ఆర్థిక రంగంపై ఆయన బలమైన ముద్ర వేశారని కీర్తించారు. పార్లమెంటు సభ్యుడిగా, ఏదైనా అంశంలో జోక్యం చేసుకున్నారంటే అందులో ఎంతో వివేకంతో కూడిన ఆలోచన ఉండేదని మోదీ వివరించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన ప్రధానిగా ఆయన విస్తృతమైన కృషి చేశారని కొనియాడారు.

## ఐఏఆర్ఐ డైరెక్టర్ గా చెరుకుమల్లి శ్రీనివాసరావు నియామకం

- భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ పదవిలో తొలిసారిగా తెలుగు వ్యక్తి

న్యూఢీల్లీ,డిసెంబర్26,(నిజం చెపుతాం) భారత వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ గా తొలిసారి ఓ తెలుగు వ్యక్తి నియమితులయ్యారు. ఐఏఆర్ఐ డైరెక్టర్ గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు నేడు ఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు.





## నా మార్గదర్శిని కోల్పోయాను


**- రాహుల్ గాంధీ**

కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల లోక్ సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ఈ విషాద సమయంలో మన్మోహన్ సింగ్ అర్ధాంగికి, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసుకుంటున్నానని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

- రిజర్వేషన్ల అంశం తేలేవరకు ఫలితాలు ప్రకటించకుండా చూడాలని పిటిషన్లు

హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెపుతాం) గ్రూప్-1 పరీక్షలపై కొంతమంది అభ్యర్థులు వేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అంశం తేలేవరకు గ్రూప్ 1 పరీక్ష ఫలితాలను ప్రకటించకుండా చూడాలని అభ్యర్థులు తమ పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆ పిటిషన్‌లలో కోరారు. విచారించిన




న్యాయస్థానం వారి పిటిషన్లను కొట్టివేసింది.

## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ

- కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు



డిసెంబర్26,(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థత కారణంగా ఆమె కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు దూరమయ్యారు. నవ సత్యాగ్రహ బైఠక్' పేరిట నిర్వహిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, మాజీ సీఎంలు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లు... ఇలా దాదాపు 200 మంది కాంగ్రెస్ నేతలు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు.అయితే, సోనియా అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ప్రియాంక గాంధీ తల్లి వెంటే ఉన్నారు. సోనియా కోలుకుంటే ప్రియాంక కూడా ఈ సమావేశాలకు హాజరవుతారని తెలుస్తోంది. కాగా, రాహుల్ గాంధీ ఈ సమావేశాలకు హాజరయ్యారు.

# బాబోయ్ కుక్కలు..




కాకినాడ, డిసెంబర్ 26 (నిజం ప్రతినిధి): కాకినాడ కోకిలసెంటర్ వెనుక ఎండోమెంట్స్ కాలనీ, రామకృష్ణ మిషన్ పార్కు వద్ద కుక్కలు బెడద ఎక్కువగా ఉంది. రాత్రిపూట గుంపుగా తిరుగుతూ పాదచారులు, వాహనదారులపై దాడి చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

# కనులపండుగగా కలియుగనాదిని బ్రహ్మోత్సవాలు

**- శ్రీ ఆంజనేయ స్వామి వారి 13 అడుగుల ఏకశిలా వాయువువిగ్రహ ప్రతిష్ట**

**- మూడవరోజు గరుడ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీవారు**

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి (రత్న రెడ్డి) డిశంబర్ 26తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కనుల పండగ జరుగుతున్నాయి మూడవ రోజు ఉదయం అన్నకుటోత్సవం ( పులిహోర స్వీట్స్ తో ) స్వామి వారికి నైవేద్యం చెల్లించారు అనంతరం వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణం లో స్వామివారి గాలి గోపురం ఎదురుగా నిర్మించిన గొల్లమండపంలో శ్రీ ఆంజనేయస్వామివారి 13 అడుగుల ఏక శిలా వాయువు విగ్రహ ప్రతిష్ట మరియు శిఖర ప్రతిష్ట జరిగింది. ఈ ఉత్సవాలకు కనులారా తిలకించడానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు సాయంత్రం మొదటిరోజు విశ్వక్సేణ, రెండవ రోజు శేష వాహనం, మూడవ రోజైన గురువారం నాడు గరుడవాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధులలో కోలాటనృత్యాలు,సన్నాయివాయిద్యాలు,గోవిందనామాల మధ్య పుష్పలంకృతుడై భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు స్వామి వారికి అడుగడుగునా మంగళ హారతులు ఇస్తూ కొబ్బరికాయలు కొడుతూ చూడడానికి కనుల పండగ స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి











# ఏలూరు రేంజ్ ఐజి స్పెషల్ డ్రైవ్.....



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 26:- ఏలూరు రేంజ్ పరిదిలో ఉన్న ఆరు జిల్లాల్లో పాత నేరస్తుల మీద నిఘా ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కాకినాడ రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసిన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ జిల్లాలో ఈమధ్యకాలంలో కాకినాడ,పెద్దాపురం సబ్ డివిజన్ల పరిధిలో వేరువేరుగా త్రిపుల్ మర్డర్ లు జరిగాయనిఈ సంఘటనల దృశ్యా గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఏర్పడితే లా అండ్ ఆర్డర్ సమస్య కలగకుండా సమస్యలు పరిష్కరించాలని జిల్లా పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశామన్నారు.నేరస్తులు నివాసం ఒకచోట.. దొంగతనాలు మరొకచోట చేస్తున్నారు. రెండు చోట్ల పోలీసు అధికారులను సమన్వయం చేసి కేసులు చేదిస్తున్నామన్నారు.చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడిన ఫోక్సో నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,ఐ.పి.ఎస్ సుష్మిత,ఏఎస్పీ రామచంద్రరావు, సిఐ చైతన్య కృష్ణ, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 26 :-. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ,నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్సంయుక్త ఆధ్వర్యంలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తీవ్రవాద స్వాతంత్ర్య సేనానిగా ప్రసిద్ధి పొందిన గొప్ప దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు అదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) లో జరిగాయి. ఉద్దమ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఉధమ్ సింగ్ గదర్ పార్టీకి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు. జలియన్‌వాలాబాగ్ మారణకాండకు ప్రతీకారంగా లండన్‌లో మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ ఓ దయ్యర్ ను చంపిన దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు




మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ జలియన్వాలాబాగ్ దురాకాండ సూత్రధారి జనరల్ ఓ డయ్యర్ ను చంపి దేశభక్తిని చాటుకున్న విప్లవ వీరుడు, జాతి గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు,మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు,మనకు అన్నం పెట్టే రైతు మన దేశానికి సరిహద్దుల లో వారి ప్రాణాలు పణంగా పెట్టే జవానులే మనకు నిజమైన హీరోలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ యువత గుండెల నిండా దేశభక్తి కలిగి ఉండాలని, స్వాతంత్ర సమరయోధులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు అడ్వాన్స్ గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వాసిరెడ్డి ఏసుదాసు



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు )డిసెంబర్ 26:- జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు, అనంతరం కాకినాడ లీలా కృష్ణ ఎంటర్ప్రైజెస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేకు అభినందన సత్కారం నిర్వహించి 2025 సంవత్సరంలో ఆయన తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులతో ఈ రాష్ట్రానికి ఎంతో సేవ చేయాలనిజగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన నాయకత్వంలో మేమందరం ప్రజాసేవలో ముందుకు నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు నూకరాజు, పేపకాయల నానాజీ, గొల్లపల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ...

**- సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు ఘనంగా**

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్...**

కాకినాడ,డిసెంబర్ 26 (నిజం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు కాకినాడలో గురువారం ఉదయం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. అన్నవరం అధ్యక్షతన గోకులం, ఎస్. అచ్చుతాపురం,జన చైతన్య లేఅవుట్ పాకల వద్ద జండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా సిపిఐ జెండాను తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహించుకున్నామని, బడుగు,బలహీన, పేద,ప్రజల సమస్యలపై, కుల మతాలకతీతంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని, శ్రామికులకు అండగా ఉండే ఎర్ర జెండా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లోఆవిర్భవించిందని, వందేళ్లు పూర్తిచేసుకున్న చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అని ఆయన అన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వా పరిపాలన మారిన పాలన విధానాలలో ప్రజలపై భారాల మోపిన, నిత్యవసర అధిక ధరలు, విద్యుత్ చార్జీలు రవాణా చార్జీలపై అధిక అధిక ధరల బారాల మోపితే సహించేది లేదని ప్రజాల శ్రేయస్సు



కొరకు ప్రజల పార్టీగా, ఉద్యమ స్ఫూర్తితో ముక్తకంఠంతో గళం విప్పుతూ నిరంతరం ఉద్యమాలు చేపడతామని ఆయనఅన్నారు. ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల హామీలను తక్షణమే అమలు చేయాలని, గత ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన స్థలాలు ఎక్కడున్నావు చూపించలేదని అందుకే గత ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంజూరు చేస్తానన్న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని, బిల్డింగ్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు తక్షణమే అమలు చేయాలని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెబుతూనే దొడ్డు దారుణ స్మార్ట్ మీటర్ బిగింపులు చేపడుతున్నారని, విద్యుత్ ఛార్జీలపై అదనపు భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరిచి చందంగా సర్ చార్జీలతో పేరుతో అధిక ధరలు వసూలు చేస్తున్నారని, ఎన్నికల హామీలను తక్షణమే అమలు



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు గడుస్తున్న ఒక్క పెన్షన్ తప్ప ఏ ఒక్క పథకము పూర్తిస్థాయిలో ఇప్పటివరకు అమలు చెయ్యలేదని, మున్సిపల్ కార్మికుల సమ్మెలో ఒప్పందం ప్రకారం కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును యధావిధిగా అమలుచేసి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ వందేళ్ళ సంవత్సరాల కేకును కట్ చేస్తూ పార్టీ సభ్యులందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జి. వెంకన్నబాబు, పార్టీ సభ్యులు మంత్ర, గురుదేవ్, లోవరాజు, భద్ర రావు, వెంకటేష్, నరసయ్య, దుర్గమ్మ, అప్పయ్యమ్మ, కుమారి, సత్యనారాయణ, అప్పన్న, సూరిబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామినిదర్శించుకున్నఎమ్మెల్యే దంపతులు





నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి డిశంబర్ 26 బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిబ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయానికి విచ్చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శ్రీమతి మహాలక్ష్మి దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులుస్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించుకున్నారు అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో దంపతుల్ని ఆశీర్వదించారు.అనంతరం ఆలయ గాలిగోపురం ఎదుట నూతనంగా ప్రతిష్టించిన ఏకశిలా శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్డీఏ నాయకులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ( మాజీ ఎంపిటిసి),నీటి సంఘం అధ్యక్షుడునల్లమిల్లిసుబ్బారెడ్డి( దత్తుడు సుబ్బారెడ్డి ),ఎంపీటీసీ చిన్నం వీర రాఘవరెడ్డి, మల్లిటి సత్యనారాయణ రెడ్డి( అబ్బాయి), తేతల సుబ్బారెడ్డి,మండ బ్రహ్మారెడ్డి, కొర్నాల సూరిబాబు, సత్తి బాపిరెడ్డి (బాపన్న) మదుకూరి వీరబాబు మరియు గ్రామ ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యులకు అవగాహనా సదస్సు...

కాకినాడ జిల్లా అన్నవరం నిజం బ్యూరో ( రామరాజు ) డిసెంబర్ 26: బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు అన్నవరంలో జరిగింది. కాకినాడ రాఘవ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ నెక్కంటి నగేష్,డాక్టర్ నెక్కంటి రాఘవ చౌదరి ( కార్డియాలజీ )డాక్టర్ వల్లూరి లోకేష్( ఆర్థోపెటిక్ సర్జన్) పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది సభ్యులు హాజరు కాగా వారందరికీ ప్రస్తుత కాలంలో వివిధ వైద్య విభాగాలలోని నూతన చికిత్స విధానాలను, గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందించే ప్రాథమిక వైద్యులకు ప్రాథమిక చికిత్సను గురించి వివరించి రోగిని సరైన సమయంలో సరైన పద్ధతులు దగ్గర్లోని ఆసుపత్రికి ఏ విధంగా తీసుకువెళ్లాలో అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కర్రెడ్ల గణపతి రావు, అందే చిక్కు కొండ, సత్యనందం,వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మన తాతారావు, వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పి.వి.సత్యమూర్తి ఇతర మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంలో రాఘవ హాస్పిటల్ అధినేత డాక్టర్ నగేష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు నిరుపేదలకు అందుబాటులో ఉంటూ వారి కుటుంబంలో ఒకరిగా కలిసిపోతూ ప్రాథమిక వైద్య సేవలను అందిస్తున్న గ్రామీణ వైద్యులందరికీ కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. ఎవరూ కూడా పరిధిని మించి వైద్యాన్ని అందించవద్దని. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఈస్ఐ. వంటి పథకాలను 100% ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందించగలమని ఆ విధంగా అందరూ చేయడం ద్వారా సమాజానికి మరింత మేలు చేసిన వారు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరూ కలిసి వైద్య విజ్ఞానాన్ని అందజేసిన




వైద్యులకు మరియు సంఘ పెద్దలకు చిరు సత్కారాన్ని చేశారు.

# ఆ ఒక్కరోజూ మద్యం విక్రయాలు అపరూ.. ప్లీజ్....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) 26 నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో మద్యం ఏరులై పారుతోందని తద్వారా రోడ్డు ప్రమాదాలకు అవకాశాలు ఉన్నాయని డిసెంబరు 31న మద్యం విక్రయాలు ఆపాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 31 రాత్రి యువకులు మద్యం సేవించి, పెద్ద పెద్ద టెంట్లు వేసి మరీ నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో, విచక్షణ కోల్పోయి పెద్ద, పెద్ద వాహనాలతో వీధుల్లో, మెయిన్ రోడ్ పై కేకలు వేస్తూ ఒక వాహనంపై నలుగురు ఎక్కి, మద్యం మత్తులో హారను కొడుతూ వెర్రి కేకలు వేస్తూ ప్రమాదలకు గురౌతున్నారని, అనేక మందిని ప్రమాదలకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఆ ఒక్క రోజు మద్యం అమ్మకాలు ఆపనిమని కోరడంలో చాలా మంది యువతను ప్రమాధాల నుండి కాపాడి నవాళ్లమాతామని అన్ని ప్రజా సంఘాలు విన్న వించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక, ఆర్పీఐ, ఐద్వా, యూటీఎఫ్, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.




# నెలకు 28 వేల రూపాయలు జీతం పెంచాలి

లి సిఐటియులి. ఆదోని డిసెంబర్ 26 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుక లి మిషనర్ కు డిమాండ్స్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న పిఎస్ గోపాల్.మున్సిపాలిటీయూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పీరా, సోమన్న, అహమ్మద్ మీరు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాల పెంపు నెలకు 28 వేల రూపాయలు తో పాటు గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాల జీవోలు జారీ చేయాలని రిటైర్మెంట్ వయసు 62

# ఆంధ్ర బాపిస్ట్ చర్చ్... నూరు వసంతాల శాంతి చిహ్నం




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 26: కాకినాడ ఎల్విన్ పేట లో సెంటినరీ ఆంధ్ర బాపిస్ట్ చర్చ్ నిర్మాణమై సరిగ్గా వందేళ్లు గడుస్తున్న సందర్భంగా చర్చ్ పాస్టర్ భాస్కర్ గెర్షోమ్, ప్రెసిడెంట్ రెయ్య రాజ్ కుమార్, సెక్రటరీ గొల్లమందల రాజేష్ ,ట్రెజరర్ వేమగిరి ఐజాక్ ప్రభాకర్, ఆధ్వర్యంలో శత జయంతివేడుకలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1874లో కెనడియన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషనరీ వారు భారత దేశంలో పలు ప్రాంతాల్లో ఈ మిషనరీ పరిచయాలను నిర్వహిస్తూ కాకినాడ ఎల్విన్ పేట లో విచ్చేసి మా సంఘం యొక్క సెంటినరీ ఆంధ్ర బాపిస్ట్ చర్చి యొక్క విత్తనం 1924లో డిసెంబరు 26న జాన్ క్రేగ్ స్థాపించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి పేద బడుగు బలహీన వర్గాలకి అనేక సేవా కార్యక్రమాల్లో విద్యా వైద్యం అందించే విధంగా ఈ సంఘం పనిచేయడం జరిగిందన్నారు. సుమారు అప్పుడు 46 మంది సభ్యులతో ఉన్న ఆంధ్ర బాపిస్టు సంఘానికి ఇప్పుడు300 మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ శతజయంతి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 500 మంది విశ్వాసకులు ఈ వేడుకలలో పాల్గొనడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమానికి సీనియర్ పాస్టర్ జెఫన్యా.పీటర్.ముఖ్య.ప్రసంగీకులుగావ్యవహరించడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపిస్టు సంఘాల సభ్యులు ఎగ్జిక్యూటివ్ , సంఘ సభ్యులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెలకు 28 వేల రూపాయలు జీతం పెంచాలి



లి సిఐటియులి. ఆదోని డిసెంబర్ 26 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుక లి మిషనర్ కు డిమాండ్స్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న పిఎస్ గోపాల్. మున్సిపాలిటీయూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పీరా, సోమన్న, అహమ్మద్ మీరు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాల పెంపు నెలకు 28 వేల రూపాయలు తో పాటు గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాల జీవోలు జారీ చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంపు చనిపోయిన లేదా అనారోగ్యం పాలైన వారి బిడ్డలకు ఉద్యోగాలు, మరియు పార్కులలో పని చేసే కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి . ఎన్ ఎం ఆర్ కార్మికుల , వీధిలైట్ల కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్ కార్మికులుతదితర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రెగ్యులర్ చేయాలని తదితర ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను, డిమాండ్ల, పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబంలో ఒకరిని వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రెప్ప, కైలాస, ముని, శివ, తదితర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

## - మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వానం



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 26,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డి గూడెం లో తేది 29-12-2024 ఆదివారం రోజున తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉన్నది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నర్రి నారాయణ,నర్రి రామలింగం,నర్రి వెంకన్న,నర్రి నరసింహ్మ,నర్రి ఎట్టయ్య, నర్రి లింగం,నర్రి సత్తయ్య,జంగయ్య, చిన్న లింగం,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి పేద ప్రజలకు అండగా సిపిఐ



**%-% బంటు వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ డిసెంబర్ 26 (నిజం న్యూస్)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్‌లో జెండాను ఎగరవేయడం జరిగిందని, అప్పటి నుండి పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్న పార్టీగా చరిత్ర సృష్టించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలు రైతులను ఇబ్బందుల పాలుచేస్తున్నాయని, తాత్కాలికంగా ఉపసంహరించిన ఈ చట్టాలను పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది ప్రాణత్యాగాలు చేశారని, 10 లక్షల ఎకరాలను పేదలకు పంచి కమ్యూనిస్టు పార్టీ గొప్ప చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు.సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల భాగంగా డిసెంబర్ 30న నల్లగొండ ఎన్జీ కాలేజీలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సభకు సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు, కౌలు రైతులు, కళాకారులు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎండి సయ్యద్, అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, ఎర్రబోతు పద్మ, లింగంపల్లి ఎంకన్న, ఎండి రహీం, శైలజ, కళావతి, సులోచన, జానీ, అక్బర్, ఆదిల్, మజీద్, యూసుఫ్, ధోని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది-
## - మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు



చౌటుప్పల్,డిసెంబర్ 26(నిజంచెపుతాం):భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సిపిఐ జెండాను మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదిగిరి రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని,నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాల నిర్వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో4500 మంది ప్రాణ త్యాగాలు చేసి,పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు.గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చిన ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు భాగంగా డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరులు మేధావులు పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శి ఉడత రామలింగం,పిల్లి శంకర్,కొండూరు వెంకటేష్,ఎస్ ఏ రెహమాన్,టంగుటూరి రాములు,బద్దుల సుధాకర్,రొండి నరసింహ,దాసరి అంజయ్య,నీల బిక్షపతి,బోయ మంకులు,దాసరి కృష్ణ,కుంటి పాపయ్య, నరసింహ, యాదయ్య,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయినందున భారీ ప్రదర్శన ఏర్పాటు





ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భారత కమ్యునిస్టు పార్టీ సి.పీ.ఐ 1925 డిసెంబర్ 25 నాటికి 100 సంవత్సరాలు పూర్తి అయినందున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక దుర్గమ్మ టెంపుల్ నుండి భారీ ప్రదర్శన ను సిపిఐ పార్టీ చేపట్టడం జరిగింది.వందల మంది మహిళలు పురుషులు కార్మికులు శ్రమజీవులు కష్టజీవులు సబ్బన్న వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వంద సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉత్సవాలను విజయవంతంగా జరుపుకోవడం జరిగింది.పార్టీ కార్యాలయం దగ్గర సిపిఐ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.సీనియర్ నాయకులకు సన్మానం చేయడం జరిగింది.ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశంలోనే పేద ప్రజలకు అనేక పోరాటాలు నడిపి పది లక్షల మంది ఎకరాల భూమిని పంచి రైతు గిట్టుబాటు ధర కార్మికులకు గిట్టుబాటు ధరలు మహిళలకు చట్టాలు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సబ్బన్న వర్గాల ప్రజలకు సాయుధుల పోరాటమై పోరాటాలను ఉద్యమాలను నడిపిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ అదేవిధంగా 10 లక్షల ఎకరాల భూమిని పంచి తాగునీరు సాగునీరు ఇంటి స్థలాలు డబల్ బెడ్ రూమ్ లో ప్రభుత్వ భూములు లావణ్య పట్టాలు దొరల దగ్గర ఉన్న భూములు పేదలకు గుంజి ఇచ్చి పేదలను నిలబెట్టిందే ఎర్రజెండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య మరియు తెడ్డు ఆంజనేయులు చౌడబోయిన పరశురాములు పొన్నబోయిన రవి పోతు ప్రవీణ్ కందుల మధు గొట్టిపాముల రాజు దార ఉదయ పోతార అంజనేయులు స్వామి పల్లె శ్రీనివాస్ కొరుటూరు శీను రాజు శ్రీనివాస్ మాటూరు జానమ్మ జాహ్నవి సంపత్ భవాని కోలాట బృందాల నాయకులు పేరపు రాములు చింతల నీలమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# సోషలిస్టు రాజ్య నిర్మాణం కోసం పోరాటాలే శరణ్యం

## - భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 26(నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరంలోనికి అడుగుపెట్టిన సందర్భంగా ఈరోజు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయ ఆవరణలో అలాగే పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు ఎర్రజెండాలను ఎగురవేయడం జరిగింది. జిల్లా పార్టీ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఎర్రజెండాలను ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన సభకు భువనగిరి పట్టణ సిపిఐ కార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ...భారత దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాలు జరుపుకుంటున్నదని భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ తర్వాత దేశ ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘమైన గర్వకారణమైన పోరాటాలు అనేకం నడిపింది సిపిఐ పార్టీ అని గుర్తు చేశారు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మహోత్తర ఉద్యమాలు నడిపింది సంస్థానాల విలీనంలో ప్రధాన పోరాట పాత్ర కమ్యూనిస్టు పార్టీది అని భారతదేశంలో అతి పెద్దదైన నైజాం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉండేదని వెట్టి చాకిరి తీవ్రమైన దోపిడీ లక్షలాది ఎకరాల భూ కేంద్రీకరణ ప్రజలను తీవ్ర దరిద్రానికి గురిచేసిందని సిపిఐ నాయకత్వంలో మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని ఇట్టి పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వం కిందనే జరిగినవన్నీ తెలియజేశారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం 8 గంటల పని దినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత కోసం సామాజిక భద్రత కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు. ప్రజా పోరాటాలలో అనేక వేలమంది ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. సిపిఐ గత చరిత్ర గర్వకారణమైనదని ప్రజా సమస్యల మీద సమరశీల పోరాటం నడపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత,సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,ఎఐటియుసి మండల కార్యదర్శి సామల,శోభన్ బాబు పట్టణ సిపిఐ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం,నాయకులు చింతల పెంటయ్య, చొప్పరి సత్తయ్య, షర్ఫుద్దీన్ బద్దం వెంకట్ రెడ్డి,కూరాకుల అబ్బులు ఎస్కే అమీర్,రేష్మ,కోలా మంజుల,అస్మా బేగం తదితరులు అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






మోటకొండూరు: డిసెంబర్ 26(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని గురువారం రోజు సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.1925 డిసెంబర్ 26వ తేదీ నేటికీ 100 సంవత్సరాలు అడుగు పెట్టిన సిపిఐ పార్టీ భారతదేశంలో ఏర్పడిన మొట్ట మొదటి రాజకీయ పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న పుట్టిన సిపిఐ పార్టీని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత స్వతంత్ర ఉద్యమంలో దేశ ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘంగా పోరాటాలు నడిపిన సిపిఐ ఆనాటి బ్రిటిష్ స్వామ్యవాదినికి వ్యతిరేకంగా వారి లక్ష్యాలను వలస వాదులుగా పారదోలాల అనుకున్న భారత దేశంలోని వర్గ పీడిత నిర్మాణానికి కార్మిక వర్గాన్ని నిర్మించడానికి సంస్థానం విలీనంలో ప్రధాన పాత్ర సిపిఐ అని ఆనాటి నైజాం వ్యతిరేక వేట్టి చాకిరివిముక్తి పై దోపిడి లక్షలాది ఎకరాలను భూములను కేంద్రీకరించి ప్రజలకు ఇప్పించిన కబ్జాదారులకు ప్రజలు గురి అయ్యారు, శ్రామికులు సమకరించి కార్మిక యజమాన్యానికి ఎనిమిది గంటల పనిని పని కొరకు పోరాటాలు న్యాయమైన వేతన కోసం ఉద్యోగ భద్రత కోసం సామాజిక భద్రత కోసం విద్యాసంఘాలు ఏర్పాటు చేసి ఉద్యమాలను నిర్ణయించి బీజేపీ అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు సమస్యల ఉద్యమాల పోరాటాలు నిర్ణయించి బిజెపి అధికారంలోకి రాకుండా నిలవరించడంలో ఐక్య ఉద్యమం నిర్ణయించినారు అని అన్నారు.అనంతరం సిపిఐ సీనియర్ నాయకులను దండ వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, అన్నబోయిన వెంకటేష్, మండల సహాయ కార్యదర్శిలు సభ్యులు మండల మూసుకు పెంటారెడ్డి,ఆలేటి బాలరాజు,కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్,మంచాల రాధమ్మ,పశువుల నరసింహ,పల్లె వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, కొల్లూరు మల్లేశం, సొప్పరి భాగ్యమ్మ,బలగాన అశోక్,జీవికపల్లి గణేష్, బీరకాయల మధు, జివికలపల్లి పాండు,రేగు పాండు,బొంగు బిక్ష తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.. ట్రాఫిక్ సీఐ కృష్ణ






యాదగిరిగుట్ట,డిసెంబర్26(నిజచెపుతాం) రోడ్డు ప్రమాదాల నివారణకు యాదాద్రి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల వారిన పడి ప్రమాదాలు కోల్పోతున్నారని. దీంతో రోడ్డు ప్రమాదాల నివారణ పై యాదాద్రి ట్రాఫిక్ సిఐ యలగొండ కృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టి 163 జాతీయ రహదారి వంగపల్లి నుండి కాకతీయ కామన్ వరకు 21 కిలోమీటర్లు విస్తరించి ఉన్న,జాతీయ రహదారిపైప్రమాదం జరిగే ప్రదేశాలను గుర్తించరు.వంగపల్లి ఎంట్రీ,ఎగ్జిట్, మోటకొండూరు ఎక్స్ రోడ్డు , తాళ్ల గూడెం బ్రిడ్జ్, బహుపేట ఎక్స్ రోడ్డు, ఆలేరు ఎంట్రీ ,ఎగ్జిట్ , మంతపురి బ్రిడ్జ్ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటర్ బ్యారియర్స్ ఏర్పాటు,కల్వర్ట్స్ దగ్గర రేడియం స్టిక్కర్స్, హజార్ బోర్డ్స్ ఏర్పాటు, కంది గడ్డ వద్ద కర్బ్ రిపేర్ వర్క్ చేపించడం, హైవే మీద నేషనల్ హైవే అథారిటీ సహకారంతో గుంతలు పుడ్చేపించి వంగపల్లి బ్రిడ్జ్ దగ్గర రంబుల్ స్ట్రిప్స్ఏర్పాటు చేశారు.ప్రమాదకర సూచి బోర్డులు హైవే పెట్రోలింగ్,రాంగ్ పార్కింగ్ చేస్తున్న వాహనాలపై చలనాలు విధించడం బ్రేక్ డౌన్ అయిన వాహనాలను మెకానిక్ పిలిపించి రిపేర్ చేయించడం,ప్రమాదాలు జరిగిన వాహనాలను వెంటనే క్రేన్ ద్వారా తొలగించుట వల్ల మరో ప్రమాదం జరగకుండా చూస్తున్నామని పండగలకు సమయంలో ప్రయాణిస్తున్న వాహన దారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నామని,ట్రాఫిక్ ఓయులేషన్ చేస్తున్న వాహనదారులకు ఫైన్ విధించడం తో పాటుగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం వల్ల 2022 సంవత్సరంలో 25, 2023 లో 20, 2024 లో 16 రోడ్డు మరణాలు క్రమక్రమంగా తగ్గుతు వస్తున్నాయి. ట్రాఫిక్ సిఐ కృష్ణ తెలిపారు. ప్రమాదాలకు కారణాలు జాతీయ రహదారిపై వాహన హై స్పీడ్ 80 ఉంటే వాహనదారులు వంద నుంచి 120 కిలోమీటర్ల వేగంతో వేగంగా నడపడం,రోడ్డు నియమాలపై అవగాహన లేకపోవటం, అజాగ్రత్తగా వాహనాలను నడపడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం కావడంతో చాలామంది వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్ళేటప్పుడు రోడ్డు క్రాస్ చేస్తూ అనాలోచితంగా రోడ్డు క్రాస్ చేయటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గమనించడం జరిగింది.తెలిపారు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను నేషనల్ హైవే అథారిటీ మరియు రోడ్డు సేఫ్టీ అథారిటీ వారితో మాట్లాడి ప్రమాదాలను తగ్గించేటట్లు ఏర్పాటు చేసామని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి 2025 సంవత్సరంలో ప్రమాదాలు తగ్గించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# ప్రాథమిక సహకార సంఘం భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట, డిసెంబర్26 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సైదాపురం శివారులో ప్రాథమిక సహకార సంఘం సొంత నిధులు రూ.70 లక్షలతో నిర్మించిన యాదగిరిగుట్ట ప్రాథమిక సహకార సంఘం భవనమును (పీఏసీఎస్) ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలోని సహకార సంఘాల్లో వెనుకబడిన యాదగిరిగుట్ట సహకార సంఘాన్ని చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి కృషితో ముందు వరుసలో ఉంచారని కొనియాడారు .రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, సంక్రాంతి లోపు పెట్టుబడి సాయం కింద రైతుల కు రైతు భరోసా ఇస్తామని.నియోజకవర్గంలో రైతుల బాగు కోసం 120 చెరువులు నింపామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం,మున్సిపల్ వైస్ చైర్మన్ కాటమ రాజు, కౌన్సిలర్లు సురేందర్, ముక్కెర్ల మల్లేష్,బూడిద సురేందర్, మరియు మాజీ పీఏసీఎస్ చైర్మన్లు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కాంపిటేటివ్ బుక్స్ అందజేస్తానన్న ఎమ్మెల్యే బీర్లు అయిలయ్య



ఆలేరు డిసెంబర్ 26 (నిజం చెపుతాం) చదవడానికి ఆసక్తి ఉన్న సరైన వసతులు లేక కనీసం బుక్స్ కూడా కొనుక్కోలేని పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇప్పించడం కోసం సైనిక గ్రూప్ పూనుకుంది.ఈ విషయమై సైనిక గ్రూప్ యాదాద్రి సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి సైనిక గ్రూప్ చేసే సేవల గురించి ఎమ్మెల్యే కు వివరించగా వారు సానుకూలంగా స్పందించి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సెంట్రల్,స్టేట్ జాబ్స్ కోసం చదివే విద్యార్థులకు తన వంతుగా 50 సెట్ల బుక్స్ ఇప్పిస్తానని హామి ఇచ్చారు.సైనిక గ్రూప్ సభ్యులు ఎంఎల్ఏ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బండారి ప్రసాద్ ముదిరాజ్,విద్యార్థులు రాజు,శ్రీకాంత్,విజయ్,ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండలం మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదగిరిగుట్ట,డిసెంబర్26(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గురువారం గిరిప్రదక్షిణ వైభవోపేతంగా, భక్తులు లక్ష్మీ నరసింహుడి నామస్మరణలతో గిరిప్రదక్షిణ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని పెద్ద ఎత్తున వచ్చిన భక్తులతో కలిసి సామూహిక గిరిప్రదక్షిణ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మాణం చేసిన యధారుషి,ప్రహ్లాద మండలపాలను ప్రభుత్వ విప్,ఎంపీ ప్రారంభించారు.అనంతరం భక్తుల తో కలసి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదఆశీర్వచనం అందజేశారు,ఆలయ అధికారులు స్వామి లడ్డుప్రసాదం అందజేశారు.





# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన మిర్యాలగూడ ఆటగాళ్లు



మిర్యాలగూడ డిసెంబర్ 26 (నిజం న్యూస్) సబ్ జూనియర్ బాలురు మరియు బాలికల బాక్సింగ్ స్టేట్ సెలక్షన్ పోటీల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ నుంచి ఎస్.కె. ఫరీహ పి, సాయి సిద్ధార్థ సౌజన్ గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. అదేవిధంగా, ఎస్.జి.ఎఫ్ అండర్-19 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పి. శ్రీ చరణ్ గోల్డ్ మెడల్, ఎల్. లావణ్య బ్రాంజ్ మెడల్, ఎస్.కె. రయాన్ కూడా బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు.మిర్యాలగూడ నుంచి సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే వీరికి గుణాకర్, జస్వంత్, బాక్సింగ్ కోచ్ ఈ. రవీందర్ గౌడ్ ప్రోత్సాహం అందజేశారు. ఈ విజయాలను పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కోచ్ రవీందర్ గౌడ్ ఆటగాళ్లను అభినందించారు.ఈ విజయాలు నల్గొండ జిల్లా క్రీడా ప్రతిభను మరోస్థాయికి చేర్చాయని, యువతను మరింత ప్రోత్సహించాలని నాయకులు సూచించారు.

# దేశ,రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ ది కీలక పాత్ర




**- విజయ రాములు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 26 (నిజం చెపుతాం)దేశ,రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ కీలక భూమిక పోషించిందని, పుట్టి 100వ ఏడాదిలో అడుగుపెట్టిన నేపథ్యంలో చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణం సిపిఐ కార్యాలయంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసు వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు శ్రీరామ్, గోపాలకృష్ణ, శ్రీహరి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చింది సిపిఐ మాత్రమేనన్నారు. సిపిఐ ని లేకుండాచేయాలని సిపిఐ పై మూడు కుట్ర కేసులు పెట్టారని, వాటిని ఛేదించుకొని ప్రజల పక్షాన అలుపెరుగని ఉద్యమాలు నడిపిందన్నారు. కార్మికులు కర్షకులు బడుగు బలహీన మైనార్టీ వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు నడిపిందన్నారు. దేశంలో సిపిఐ పాల్గొనని ఉద్యమాలు లేవన్నారు. తెలంగాణ ప్రాంతంలో సిపిఐ సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖిత దిగిందన్నారు. నిజాం సర్కార్ మెడలు వంచేందుకు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి నుంచి ప్రజల విముక్తి కోసం పోరాటం నడిపిందన్నారు. పేదలకు పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ఈ ఉద్యమంలో4500 మంది సిపిఐ నేతలు, కార్యకర్తలు అమరులయ్యారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ మడమ తిప్పని పోరాటం చేసిందని, ప్రత్యేక రాష్ట్రం కావాలని జాతీయ పార్టీ తీర్మానం చేసిందన్నారు. సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 కు 100 వ ఏడులోకి అడుగుపెట్టిందన్నారు. వనపర్తిజిల్లాలో పార్టీ ఉన్న, లేని గ్రామాల్లో సిపిఐ పోరాటాల చరిత్రను వచ్చేడిసెంబర్ 26 వరకు ఏడాది పాటు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ పిలుపునిచ్చిందన్నారు. నల్లగొండలోఈ డిసెంబర్ 30వ తేదీన 100వ సంవత్సరం సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, చంద్రయ్య, రవీందర్, గోపాలకృష్ణ, శ్రీహరి, ఎత్తం మహేష్, శివ, భూమిక శిరీష చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు

చందుర్తి డిసెంబర్ 26(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ మరియు జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, సమన్వయంతో నిరుద్యోగ యువతీ యువకుల కొరకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్, ప్రతిమ ఫౌండేషన్ శ్యామల, చందుర్తి మండల కోఆర్డినేటర్ శ్రీలత, పరమేష్ లు హాజరై ఉచిత శిక్షణ మరియు ఉద్యోగావకాశాల గురించి వచ్చిన వారికి వివరించారు ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువతి యువకులు, మరియు కార్యక్రమ నిర్వాహకులు మంజుల, గంగాధర్, మదు, సతీష్, సుధాకర్,గంగాధర్, ముకేష్, శ్రీనివాస్, సాయికృష్ణ, శివ, గంగమల్లు, చరణ్, శంకర్, నరేష్, ప్రశాంత్, వంశీ, సాగర్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రాచీన ఉమామహేశ్వర శివాలయం అధ్యక్షులుగా పాలకూర్ల సతీష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 26,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని ప్రాచిన ఉమామహేశ్వర శివాలయం నూతన అధ్యక్షునిగా పాలకూర్ల సతీష్ గౌడ్ దేవాలయ కమిటీ వారు ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో దేవాలయ ప్రధాన కార్యదర్శిగా సూరపల్లి జవహర్,సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన కృష్ణకుమార్ యాదవ్,బాకారం గణేష్ సాగర్,సూర చిన్న రాజయ్య,కోశాధికారిగా దూసరి శ్రీను,ప్రచార కార్యదర్శిగా గొల్లూరు శ్రీశైలం,ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య(సూర్య),పాలకూర్ల గిరి గౌడ్,కేశవులు,సాదు వెంకన్న,సురక్షితం,ఉమా శంకర్,జనార్దన్ రెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక



ఇల్లంతకుంటడిసెంబర్26( నిజం చెపుతాం) ఇల్లంతకుంటమండలంలోని గాలిపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జెట్టి కీర్తన సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల18 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై,ఈనెల 27నుండి 30 వ,తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న కీర్తనను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని మండల ఎస్జిఎఫ్ కన్వీనర్ సిహెచ్. సంపత్ రావు అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి**

చౌటుప్పల్,డిసెంబర్ 26( నిజంచెపుతాం): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు.చౌటుప్పల మండలంలోని ధర్మోజీగూడెం గ్రామానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు సామిడి లింగారెడ్డి,కొంతం ప్రభాకర్ రెడ్డి,బోనకుర్తి హరికృష్ణ లు చౌటుప్పల మండల కేంద్రంలోని లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.... రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ కొంత బుచ్చిరెడ్డి,ఐతరాజు లింగస్వామి,శంకర్, విజయ చారి,స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ అవకాశం కల్పిస్తే వెల్టూర్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటా

**- గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**
**- దయ్యాల శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 26 (నిజం చెపుతాం)రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల శేఖర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే సర్పంచ్ అభ్యర్థులు ఎవరికివారు తమ అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే వెల్టూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు దయ్యాల శేఖర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆసక్తిగా ఉన్నారు. ముఖ్యంగా రిజర్వేషన్లు కీలకంగా మారినట్టు తెలుస్తుంది. గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ .. ఈసారి తప్పకుండా ప్రజా ప్రభుత్వంలో వెల్టూరు గ్రామానికి సర్పంచ్ గా ఎస్సీ రిజర్వేషన్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వస్తే తప్పకుండా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని దయ్యాల శేఖర్ అంటున్నారు. సర్పంచిగా గ్రామ ప్రజలు అవకాశం కల్పిస్తే .. ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. హంగు ఆర్భాటాలు లేకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ గ్రామంలోని ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరుతున్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో గ్రామ ప్రజల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎంతోమంది ఆశావాహులు ఉన్నప్పటికీ తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేస్తూ... ప్రజలకు ఏలాంటి నాయకుడు కావాలో తెరచాటన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఆశావాహులు ఎంతమంది ఉన్నా తనదైన శైలిలో గ్రామానికి ఏమి కావాలో,గ్రామాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలో... అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించడానికి సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా



ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రం, సంత బజార్ , బ్యాంకు, జూనియర్ కళాశాల వంటి ఈ ప్రధాన అంశాల పైన దృష్టి పెట్టి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు వీటిని ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలోని యువతకు, గ్రామ ప్రజలకు ఉపాధి కలుగుతుందని, గ్రామానికి రెవెన్యూ వచ్చేందుకు అవకాశం ఉంటుందని, పరిపాలనకు సౌలభ్యంగా ఉంటుందని భావిస్తున్నాను అని అంటున్నారు. కనుక వీటి మీదనే ఎక్కువ దృష్టి సారించి ప్రజలకు నెరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రజా క్షేత్రంలోకి విస్తృతంగా వెళ్లి తమ అభ్యర్థిత్వనికి మద్దతు కోరే అవకాశం కనిపిస్తుంది. తన మన అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ముందుకెళ్లాలని ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తుంది. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తా సర్పంచ్ గా అవకాశం కల్పించండి, సహకరించండి. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని దయ్యాల శేఖర్ కోరుతున్నారు.

# మండల కేంద్రంగా జంగమాయపల్లి, బలిజపల్లి

**- మాజీ జెడ్పీటిసి రమేష్ గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 26 (నిజం చెపుతాం)బలిజపల్లి గ్రామం ప్రత్యేక గ్రామపంచాయతీ గానే ఉంటుంది.బలిజపల్లి గ్రామ ప్రజల అభిష్టమే తుది నిర్ణయం.జంగమాయపల్లి- బలిజపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.బలిజపల్లి గ్రామ ప్రజల అభిష్టం మేరకు గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ గానే ఉంచుతూ..ఇదే క్రమంలో జంగమయ్యపల్లి- బలిజపల్లి గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వానికి నివేదికలను సమర్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు.బలిజపల్లి జంగమయ్యపల్లి జంట గ్రామాలను ఒకటి చేస్తూ మేజర్ గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రబోజల్స్ కు బలిజపల్లి గ్రామ ప్రజలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయడంతో బలిజపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ గానే ఉంచుతూ... జంగమాయపల్లి - బలిజపల్లి జంటల గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోబడినట్లు ఆయన పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలను గౌరవిస్తుందని గ్రామస్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని ఇట్టి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అంగరంగ వైభవంగా లక్ష తులసి పూజ..

## ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న దావుల వీరప్రసాద్



తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 26 నిజం చెపుతాం అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం లో గురువారం రోజున అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగుబంగారం అయ్యప్ప స్వామి అని అన్నారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో స్వామికి దీక్ష చేసినట్లయితే అనుకున్న కార్యాలసిద్ధిస్తాయని, భక్తిశ్రద్ధతో వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని, సంతోషంగా తిరిగి రావాలని కోరారు.

### - కన్నుల పండువగా తులసి మాలలతో దేవతామూర్తుల అలంకరణ
### - ఆధ్యాత్మికతతో నిండిపోయిన శ్రీ కోదండ రామాలయం

నేరేడుచర్ల డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగాగురువారం అంగరంగ వైభవంగా లక్ష తులసి పూజ మహోత్సవాన్ని నిర్వహించారు. వేద పండితులు మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఎనిమిది మంది రుత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో వీనుల విందుగా శ్రీరామ సహస్రనామావళి పటించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీ గోదా రంగనాయకుల విగ్రహాల వద్ద తులసి దళాలతో అర్చన చేశారు.మహిళా భక్తులు భక్తులు సహస్రనామావళి లో భాగస్వాములై రుత్వికులతోపాటు పటించారు. సహస్రనామావళి మధ్యలో హారతుల సమయంలో జైశ్రీరామ్ జై శ్రీమన్నారాయణ నినాదాలతో ఆలయం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. తులసి దళాలతో దేవతామూర్తులు అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. మొదట వేకువ జామున వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర పుష్పాలంకరణ పూజలు చేసి



తిరుప్పావై పారాయణం చేశారు, శ్రీ లక్ష తులసి పూజ లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో. %బాజ% రవీందర్ నాయక్, పులిజాల వెంకటరమణారావు, మురారిశెట్టి రమేష్, గోళ్ళ సుధాకర్, చిత్తనూరి సత్యనారాయణ, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, వీరమల్ల



సత్యనారాయణ, మా శెట్టి సైదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు , బాలేనసైదులుకందిబండశ్రీనివాసరావు, రెడ్డి మల్ల వెంకటరమణారెడ్డి, సింగిరి కొండ లచ్చయ్య, కుంకు మోహన్ రావు, సైదాచారి పోతుగంటి రవి, పి దుర్గాప్రసాద్, వల్లూరు శ్రీనివాసరావు, వంకాయల శ్రీనివాసరావు, ఈగ శ్రీనివాసరావు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి




హుజూర్ నగర్ డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ బీహార్ మహిళా అంత్యక్రియలకు సంపత్ అన్న సహకారంబతుకుతెరువు కోసం ఊరు కాని ఊరు వచ్చి జీవనం సాగిస్తున్న బీహార్ కు చెందిన జితేందర్ పట్టణంలోని బస్తాల కంపెనీలో వర్కర్ గా పనిచేస్తున్నాడు ఆయన భార్య జయంతి దేవి గురువారం తెల్లవారంజామున గుండెపోటుతో మరణించింది అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక ఏమి చేయాలో తెలియక నిసాయ స్థితిలో ఉన్న బీహార్ వ్యక్తికి పట్టణానికి చెందిన వెన్నం ప్రసాద్ స్పందించి విషయాన్ని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డికి తెలియపరచడంతో వెంటనే స్పందించిన సంపత్ రెడ్డి పనిచేసే యజమాన్యంతో ఫోన్ ద్వారా మాట్లాడి అంతే క్రియలకు అయ్యే ఖర్చులను యజమాని సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది జితేందర్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారు మానవత దృక్పథంతో జితేందర్ ను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు సహకరించిన అబ్దుల్ సమీద్ మరియు యజమాని నిర్వాహకులకు వైస్ చైర్మన్ సంపత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# మేడిపల్లి మండలంలో ఘనంగా సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు- రచ్చ కిషన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 ( నిజం చెబుతాం)మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన దండు రమేష్ జరగగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలన పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కామకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు. కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి 29 వరకు కాన్పూర్ లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల,బీసీ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బాపరాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి %డ% అధ్యక్షులు సి.హెచ్ మాధవి, జ్యోతి, బి కే ఎం యు మండల కార్యదర్శి %డ% అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, రైతు సంఘం



మండల కార్యదర్శి కనకయ్య, ఆటో యూనియన్ మండల కార్యదర్శి దండు మధర్, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, నీలిమ, భారతమ్మ, మణెమ్మ, లక్ష్మి, సత్తమ్మ భీమరాజు, ఏడుకొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండ ఎర్రజెండా

### - కంబాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




హుజూర్ నగర్ డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని హుజూర్నగర్ మండలం అమరారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అరుణ పథకం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ ఎర్రజెండా పేద ప్రజల అండ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆల్భవించి నేటికి వంద సంవత్సరాల పూర్తిచేసుకుందని వారన్నారు. 100 సంవత్సరాల క్రితం ఏ ఆశయాల కోసం అయితే ఆవిర్భవించిందో నేటికీ అదే ఆశయం కోసం పోరాడుతుంది అదే ఎర్ర జెండా గొప్పదనం అని అని అన్నారు ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని యువ నాయకుడు కర్నాటి శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కందులవెంకటేశ్వర్లు అమరవరంశాఖ కార్యదర్శి పడిగపాటి సైదిరెడ్డి, సహాయ కార్యదర్శి గుంజ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర హెూం సహాయాక మంత్రిగా బండి సంజయ్ గణ స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

### - నాగర్ కర్నూల్ జిల్లా ఓబిసి అధ్యక్షులు నిరంజన్ గౌడ్ శాలువా కప్పి స్వాగతించారు

ఊర్కొండ( నిజం చెపుతాం)ఉమ్మడి పాలమూరుకీ విచ్చేయుచున్న కేంద్ర హెూం సహాయాక మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా జడ్చర్ల కీ విచ్చేసిన బండి సంజయ్ అన్న ఉర్కొండ మండల తరుపున్న నాగర్ కర్నూలు జిల్లా %బాదీజ% మొర్చ అధ్యక్షులు వాగులు దాస్ నిరంజన్ గౌడ్ బండి సంజయ్ అన్న శాలువాతో గణ స్వాగత పలికీ ఉర్కొండ మండలలోని పలు సమస్యలపై చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో %దీజేవీ% మండల సినియర్ నాయకులు టీ అరవింద్ గౌడ్ . ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మహేందర్ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ మోర్చా



కార్యదర్శి రాఘవేందర్ బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరి హాస్పిటల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 ( నిజం చెబుతాం) డాక్టర్, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ దగ్గర దమ్మయి గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పిటల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్ ఎండీ భాను చందర్ , డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో సుప్రభాత సేవ కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ధనుర్మాసం సందర్భంగా 11వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన, మరియు అష్టోత్తర శతనామావళి. గోత్రనామార్చన. సేవా కాలము. ఆరిగింపు. స్వామివారికి. అమ్మవారికి. ఆల్వార్లకు. మంగళ శాసనము. 11వ పాసుర తాత్పర్యం (భావం) దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది, అదేవిధంగాబహుళ ఏకాదశి సందర్భంగాలి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం చేయించినవారు:- అమరబోయిన వేణుగోపాలరావు ధర్మపత్ని ఉమా దంపతులు హుజూర్నగర్ వాస్తవ్యులులిఅన్నప్రసాధ వితరణ చేయించినా వారుఅంకతి నాగేందర్ ధర్మపత్ని శివ జ్యోతి దంపతులు మరియు అంకతి మధుసూదన్ రావు ధర్మపత్ని కరుణ కుమారి దంపతులు కరక్కాయలగూడెం వాస్తవ్యులు, ఈ కార్యక్రమంలో:- ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మెరిగా కవిత. వేముల నరసింహారావు, కోలకృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు, మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని గోపాలం. యరగాని పూర్ణ, యరగాని నరసింహారావు, రాగం లింగయ్య. వెంకటేశ్వర్లు, వీరస్వామి. సైదులు. ముడుంబై లక్ష్మీ, అనసూర్యమ్మ, ఉషారాణి. అరుణమ్మ, సక్కుబాయమ్మ, లక్ష్మి, నాగమణిపుష్ప, పల్లవి ఎలమంచమ్మ, మరియుఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## చిల్కానగర్ శివాలయంలో అయ్యప్ప స్వామి మండల పూజ లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 26 ( నిజం చెబుతాం ) చిల్కానగర్ డివిజన్లోని చిలకేశ్వర ఆంజనేయస్వామి ఆలయంలో చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం న్యూ రాంనగర్ కాలనీలో ప్రవీణ్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు,కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, శ్యామ్, ప్రత్యేక ఆహ్వానితులుగా అంబర్పేట్ శంకర్ పాల్గొన్నారు మరియు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు బూరుగుల



రమేష్ గౌడ్ , గురుస్వాములు దాసరి కృష్ణ, అమృతరావ్, వాసు, కందాడి శ్రీనివాస్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు మొదలగు వారు పాల్గొన్నారు

## వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 ( నిజం చెబుతాం )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్న జన్మదినం సందర్భంగా గురువారం గచ్చిబౌలి లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రేస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్ ,భూపతి రెడ్డి

## యాదవుల చైతన్యానికి కృషి చేయాలి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 26(నిజం చెపుతా%శీ%) జగిత్యాల జిల్లాలో ఉన్న యాదవులందరిని చైతన్య పరచడానికి యాదవ విద్యా వంతులు, మేధావులు అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్, రెబ్బాస్ మల్లన్న యాదవ్ సుభాష్ యాదవ్ అన్నారు..బుధవారం బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ తల్లీ ఫంక్షన్ హాల్లో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించి యాదవుల చైతన్యం,ఐక్యత,సమస్యల పరిస్కారం సభ్యత్వ నమోదు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు..అనంతరం సభ్యత్వాలు తీసుకున్న సంఘ సభ్యులకు రసీదులను అందించిన అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు.. యాదవ సంఘం అడహాక్ కమిటీ బుగ్గారాం మండల ఇంచార్జిలుగా..ఎరవేణి వినోద్ యాదవ్, దొరగాండ్ల జగన్ యాదవ్ పెద్దినేని రాజేందర్ యాదవ్, లని అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎరవేణి వినోద్ యాదవ్, పర్మాల రాజ శేఖర్ యాదవ్,చిన్న గంగయ్య యాదవ్,చేదరి మల్లేశం యాదవ్,గంతిలసురేష్ యాదవ్,పర్మాల రాజేష్ యాదవ్,సత్తన్న యాదవ్,పెద్దినేని రాజేష్ యాదవ్, జక్కుల భూమేష్ యాదవ్ మోతుకు మహేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## వ్యక్తి అదృశ్యం - కేసు నమోదు

### - మాడ్గుల సీఐ జగదీష్...



మాడ్గుల డిసెంబర్ 26 (నిజం చెపుతాం): మాడ్గుల మండలం దొడ్లపహా డు గ్రామానికి చెందిన ఏదుల వెంకటేష్ గత నెల 15వ తేదీన తండ్రితో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయి ఈనెల 26వ తేదీ వరకు కనిపించకపోవడంతో తండ్రి ఏదుల పెంటయ్య గురువారం మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ జగదీష్ చెప్పారు. సీఐ తెలిపిన వివరాల మేరకు తప్పిపోయిన వ్యక్తి ఎత్తు 5.5 అడుగులు, రంగు చామన ఛాయా, ముఖం కోల ముఖం ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే మాడ్గుల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరు.

## మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీగా సాయి మనోహర్ బాధ్యతలు స్వీకరించారు.



శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మాదాపూర్ టీ . సాయి మనోహర్ ఇటీవలే డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ )గా పదోన్నతి పొందారు, ఈరోజు డిసెంబర్ 26, 2024న డీసీపీ ట్రాఫిక్, మాదాపూర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు, శ్రీ సాయి మనోహర్ 1996లో సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ ఐ )గా పోలీసింగ్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అతను 2008లో ఇన్‌స్పెక్టర్‌గా, 2013లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డి సి పి )గా మరియు 2022లో అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ డి సి పి )గా పదోన్నతి పొందారు. డిసెంబరు 16, 2024న డిసిపిగా అతని పదోన్నతి నిర్ధారించబడింది,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓ ఎస్ డి )గా కూడా పని చేయడం గమనార్హం, సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, రోడ్డు భద్రతను పెంపొందించేందుకు తన నిబద్ధతను వ్యక్తం చేశారు.

## అనుమతులు లేకుండా మద్యం పార్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### - ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాద్ చౌహన్..




మాడ్గుల డిసెంబర్ 26( నిజం చెపుతాం): అనుమతులు లేకుండా మద్యం పార్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బద్యానాద్ చౌహన్ అన్నారు.2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అమనగల్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమనగ ల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్,మాడ్గుల,తలకొండపల్లి,కడ్తాల్ మండలాలలోని ఆయా గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు ముందుగానే ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని ఆయన సూచించారు. అనుమతులు లేకుండా జరుపుకునే నూతన సంవత్సర వేడుకలలో మద్యం వాడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.నాలుగు మండలాలలోని వివిధ గ్రామాలలో ఉన్న ఫంక్షన్ హాల్, దాబాలు,ఫామ్ హౌస్ లలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఆయన సూచించారు.అనుమతుల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే ముందు ఏమైనా సందేహాలు ఉంటే ఆమనగల్ ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.అదేవిధంగా నాటు సారా, బెల్లం, స్పటిక మత్తు పదార్థాలకు సంబంధించిన ఏవైనా నిల్వ ఉంచిన అమ్మిన, రవాణా చేసిన ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంటాయని ఆయన తెలిపారు.

## రుచి డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 26 షాద్ నగర్ పట్టణంలోని చటాన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుచి డైరీ కేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను యజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ కౌన్సిలర్, అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్ కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం ,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్...



గండిపేట్, డిసెంబర్ 26 (నిజం చెపుతాం): భారతరత్న అవార్డు గ్రహీత మాజీ దేశ ప్రధాని దివంగత వాజ్పేయి 100వ జయంతి పురస్కరించుకొని పద్మనాభ నగర్ కాలనీలో బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధీరజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత మాజీ దేశ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. కేవలం 5 సంవత్సరాల్లో దేశ ప్రధాని వాజ్పేయి అభివృద్ధి పథంలో వేగవంతంగా నడిపారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ హ్యూమన్ రైట్స్ సంస్థలో నియామకాలు




షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ డిసెంబర్ 26 ( నిజం చెపుతాం న్యూస్)శేరిలింగంపల్లి : హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ప్రముఖ హ్యూమన్ రైట్స్ సంస్థ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లో తెలంగాణా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నియామకాలు ఉన్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం ట్రెజరర్ ఎండి. గౌసుద్దీన్ పేర్కొన్నారు. జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం పని చేయాలని ఆసక్తి, అర్హతలు ఉన్నవాళ్లు తమని సంప్రదిస్తే వారి వారి జిల్లాల్లో లేదా రాష్ట్రంలో వారికి తగిన హెూదా కల్పించి నియామకాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘనలు ఎక్కువ జరుగుతున్నాయని, మన హక్కులు కాపాడుకోవడం మన బాధ్యత కాబట్టి భారత రాజ్యాంగం ప్రకారం చట్ట బద్దంగా వాటిని ఎలా కాపుడుకోవాలి, హక్కుల పరిరక్షణ కోసం మనం ఎలా ముందుకు వెళ్ళాలి అని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలో మన సంస్థ ద్వారా పని చేయడం జరుగుతుంది. మనం ప్రభుత్వానికి, అధికారులకు సహకరిస్తూ మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి. మన జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది భాధితులకు అండగా నిలవడం, ఆదుకోవడం చాలా గర్వించదగ్గ విషయం అని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో విజయ్ కుమార్ గారు పని చేయడం ఆయన అడుగుజాడల్లో సమాజ శ్రేయస్సు కోసం మనం కూడా పని చేయడం చాలా ఆనందంగా ఉంది. కాబట్టి ఎవరైనా మాతో కలిసి పని చేయాలనుకుంటే ఈ 97018 07106 నంబర్ కు సంప్రదించగలరు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చైర్మన్ మహమ్మద్ బషీరుద్దీన్ కూడా పాల్గొన్నారు

# మాడ్గులను మేజర్ గ్రామపంచాయతీగానే కొనసాగించాలి

### - కాంగ్రెస్ నాయకుల డిమాండ్..



మాడ్గుల డిసెంబర్ 26( నిజం చెపుతాం):మండల కేంద్రమైన మాడ్గుల గ్రామపంచాయతీని విడదీసేందుకు జరుగుతున్న కుట్రలను ఆపాలని మాడ్గులను మేజర్ గ్రామపంచాయతీగానే కొనసాగించేందుకు ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ చూపాలని మాడ్గుల మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు అన్నేపాక జంగయ్య,మాజీ ఎంపిటిసి ముదేంటి దేవయ్య గౌడ్ లు కోరారు.మాడ్గుల గ్రామపంచాయతీ నుండి పెద్ద మాడ్గుల గ్రామాన్ని విడదీసేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు కోరినట్లు దానికి అనుగుణంగా మండల స్థాయి అధికారులు నివేదికలు పంపినట్లు ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుందని దీనివల్ల గ్రామ అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుందని వారు అన్నారు.మాడ్గుల మండలం పూర్తిగా గ్రామీణ ప్రాంత నేపథ్యం ఉన్న మండలమని మండల కేంద్రమైన మాడ్గుల గ్రామాన్ని విడదీస్తే అధికంగా నిధులు తేవడానికి సాంకేతిక పరమైన చిక్కులు వస్తాయని అందుకోసం మాడ్గుల గ్రామాన్ని విడదీయొద్దని వారు కోరారు.మాడ్గుల గ్రామాన్ని వీలైతే పూర్వపు నర్సాయపల్లి,జయరాం తండా,పకీర తండాలను కలిపి మేజర్ గ్రామపంచాయతీగా అభివృద్ధి పరిచినట్లయితే జనాభా ప్రాతిపదికన అత్యధికంగా నిధులను తేవడానికి ఆస్కారం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు.ఒకే పేరుతో అన్నదమ్ములుగా కలిసి ఉన్న మాడ్గుల, పెద్ద మాడ్గుల గ్రామాలను విడదీయడానికి ఏ ఒక్కరూ ప్రయత్నం చేసిన చరిత్ర హీనులుగా నిలిచిపోతారని ఆ పాపం ఎవరు అంటగట్టుకోవద్దని కలిసి ఉన్న గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ఇప్పుడు మన ప్రాంతవాసి గ్రామ అల్లుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నందున ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో గ్రామాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా నిలుపుదామని వారు అన్నారు.ఈ సమావేశంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ముద్దం రాములు గౌడ్, ఎమ్మే శ్రీనివాసులు కురుమ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ..




శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 ( నిజం చెపుతాం ) : – ఏసు ప్రభువు ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గం మరియు డివిజన్ ప్రజలపై ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకాక్షించారు. శేరిలింగంపల్లి డివిజన్ లో గల పాపి రెడ్డి కాలనీ లో ఉన్న షాలేము ప్రేయర్ హౌస్ మరియు పలు చర్చిలను తదితర పాస్టర్ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా దైవజనులు పల్లం శేషగిరి రావు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్పొరేటర్ చే క్రిస్మస్ స్పెషల్ క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రేమతో మెలగాలని పిలుపునిచ్చారు. పండగ వేళ శేరిలింగంపల్లి డివిజన్ లో ఉన్న చర్చిలు యేసు నామస్మరణతో మార్మోగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపి రెడ్డి కాలనీ లో ఉన్న షాలేము ప్రేయర్ హౌస్ లో జరిగిన క్రిస్టమస్ వేడుకలో పాల్గొన పాస్టర్ పల్లం శేషగిరి రావు సంఘ పెద్దలు రాంబాబు , రమేష్ , వెంకన్న , మూర్తి , సుధాశ్రన్ , నోవ , ఇమ్మానియేల్, సైమన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...




తల్లాడ డిసెంబర్ 27 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ డి హరిత నీ మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ యనమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు అదేవిధంగా ఎస్సై హరిత గారితో పది నిమిషాలు మాట్లాడటం జరిగినది 2013 సుప్రీంకోర్టు ఆదేశాల మీద ఆడపిల్లల పని చేసే ప్రదేశాలలో ఇంటర్నల్ కమిటీ వేయాలని అడగగా వెంటనే స్పందించి కమిటీ ఫోన్ చేస్తానని చెప్పిన కల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు యొక్క కమిటీ ఉద్దేశపూర్వం సమాచార హక్కు చట్టం వినియోగదారుల చట్టం పోక్సో చట్టం బాల్య వివాహ చట్టం బాల కార్మికుల చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు విద్యా హక్కు చట్టం తదితర చట్టాలపై అవేర్నెస్ మీటింగ్ పెట్టొచ్చు ప్రజలకు తెలియజేసే విధంగా పనిచేయుటము ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్

# ధర్నా చౌక్ దగ్గర యాదవుల నిరాహార దీక్ష భేరి రామచందర్ యాదవ్ పిలుపు..

శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 ( నిజం చెపుతాం ) : – మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇయ్యాలని డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ దగ్గర యాదవుల నిరాహార దీక్ష భేరి రామచందర్ యాదవ్ పిలుపు 28 శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మరియు యాదవ్ హక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశీ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల నిరాహార దీక్ష విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రం నలుమూలల 33 జిల్లాల యాదవ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున వేలాదిగా యాదవులు తరలి వచ్చి యాదవ్ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ యాదవులకు సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు బీసీలు ఎంతో కృషి చేసిన వారికి నామినేట్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎంతోమంది యాదవులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసినారు. కాంగ్రెస్ పార్టీ లో యాదవులకు బీసీలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ దామాషా పద్ధతిన రెండు మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంది. యాదవులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానము రాహుల్ గాంధీ గారు పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ గట్కరి యాదవులకు మంత్రి మండలి స్థానం కల్పించాలి అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవి వియ్యాలని యాదవులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి డిమాండ్ చేస్తున్నారు అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవిలో స్థానం ఇవ్వాలి లేదంటే రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి వార్డ్ మెంబర్ కౌన్సిలర్ కార్పొరేటర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం అని డిమాండ్ చేసినారు భేరి రామచందర్ యాదవ్. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, పాములేటి యాదవ్, మధు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, మరముని శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, మరియు యాదవ సంఘం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు యాదవులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు యాదవ్ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# సమ్మెతో నిలిచిన చదువులు...

### - పరిష్కరించాలంటూ విద్యార్థుల ఆందోళన

చర్ల, డిసెంబర్ 26 ( నిజం న్యూస్ ) : సమగ్ర శిక్షా అబియాన్ ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా పాఠశాలలో విద్యా భోదన నిలిచిపోయింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఈ నెల 10 వ తేదీ నుండి సమ్మెకు దిగారు. ఈ సమ్మె 17 వ రోజుకు చేరుకుంది. కస్తూర్బా పాఠశాలలో విదులు నిర్వహించే ఉపాధ్యాయులు, సిబ్బంది సర్వ శిక్షా అభియాన్ క్రింద కు రావడంతో వీరంతా విదులను బహిష్కరించి గత 17 రోజులుగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం (పాల్వంచ) కలెక్టర్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో పాల్గొంటున్నారు. దీంతో గత 17 రోజుకుగా విద్యాభోదన నిలిచిపోయింది. కేవలం ఇద్దరు డ్యూటీ టీచర్స్ తో ఇన్నాల్లూ విద్యార్థులకు బోదించకుండా వారితో పాఠ్యాంశాలను చదివించారు. రోజులు గడుస్తున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి సారించకపోవడంతో రేపటి నుండి డ్యూటీ టీచర్స్ సైతం సమ్మెకు దిగనున్నారు. ఫలితంగా పూర్తిస్థాయిలో విద్యాబోదన నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రభుత్వం పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో పరీక్షల



సమయం దగ్గర పడుతున్నందున ఉపాద్యాయుల సమ్మె తమ భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందన్న ఆందోళన విద్యార్థులు, తల్లితండ్రులలో నెలకొంది. దీంతో గురువారం తరగతులను బహిష్కరించిన విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని ప్రదాన గేటువద్ద ప్రభుత్వ విదానాలకు నిరసనగా నినాదాలు చేసారు. ప్రభుత్వం చొరవ చూపి ఉపాద్యాయుల సమస్యలను తీర్చడం ద్వారా సమ్మె ను విరమింప చేసి తమ తరగతులు సాఫీగా జరిగే విదంగా చూడాలని ప్రభుత్వానికి విద్యార్థులు విజ్ఞప్తి చేసారు.

# ప్రభుత్వం చర్చలు జరపాలి: టిపిటిఎఫ్



భద్రాచలం డిసెంబర్ 26 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సంవత్సరాల తరబడి గిరిజన విద్యారంగ అభివృద్ధి కోసం పని చేస్తూ తమ సమస్యలపై సమ్మె చేస్తున్న గిరిజన సంక్షేమ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ ముందు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్టిలు) నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడుతూ.రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనంతో పని చేయవలసి వస్తుందని, జీతాల చెల్లింపులు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించబడకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు మహిళా సిఆర్టి లకు మెటర్నరీ సెలవులు మంజూరు చేయబడకపోవడం, చనిపోయిన సిఆర్టి లకుటుంబాలకుఆర్థికపరంగా కారుణ్య నియామకాల పరంగా ఎటువంటిభరోసాఇవ్వలేకపోవడం, ఇతర డిపార్ట్మెంట్ల మాదిరిగా వీరికి పని చేస్తున్న టైం స్కేలు యొక్క మూలవేతనంచెల్లించబడకపోవడం లాంటిసమస్యలుఉన్నతాధికారులు చర్చలకుపిలిచి పరిష్కరించకపోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పేరుతో ప్రభుత్వం బెదిరించడం సరికాదని, రెగ్యులర్ ఉపాధ్యాయులు కూడా వీరి సమస్యలపై స్పందించి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని వారు అన్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ వీరికి కుటుంబ భారం పెరుగుతుండగా అందుకు అనుగుణ్యంగా వీరి వేతనాలు పెంచబడకపోవడం, కనీసం మూల వేతనాన్ని చెల్లించకపోవడం ప్రభుత్వానికి తగదని ఇప్పటికైనా వారితో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# రజక జనాభా దామాషా ప్రకారం మా కు ఇందిరమ్మ ఇల్లుమంజూరుచేయాలి




## - హలో రజక చలో కలెక్టరేట్

భద్రాచలం డిసెంబర్ 26 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ నంద్యాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది సమావేశంలో రజక వృత్తిదాల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్యపాల్గొనిమాట్లాడుతూశుక్రవారంజరగబోయే హలో రజక చలో కలెక్టరేట్.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుమరియు 6 గ్యారంటీల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం వేగవంతం చేసింది కావున జిల్లాలో ఉన్న రజకులందరూ అవకాశాన్ని వాడుకోవాలనిఅదేవిధంగా మా జనాభాదామాషా ప్రకారం ఇందిరమ్మఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్త రజక ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తులు చేపిస్తున్నామనివాటిని పరిశీలించి రజక జనాభా దామాషా ప్రకారం ఇల్లుమంజూరు చేయాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి ఎలక్షన్ డిక్లరేషన్లు రజకులకు వ్యక్తిగతంగా 10 లక్షలురజక సొసైటీ ఫెడరేషన్ ద్వారా 30 లక్షలు ఇస్తామని అన్నారువాటి దరఖాస్తులు కూడా రేపు చేసుకోవాలనిప్రభుత్వం ఆ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజకులు ఆర్థికంగా వెనకబడి ఉన్నారువారి చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూమిఇనాంభూమిగ్రకులపెత్తందారులుబలవంతంగా కబ్జా చేశారనివారి భూములు వారికి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారంఇనాం భూములు కొన్న అసైన్డ్ భూములు కొన్న చెల్లవని చట్టరీత్యా నేరమని చెప్తున్నారుకావున మా భూములు మాకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సాలికొలశివకుమారి,యాదగిరి, రామ తులసి, కంచర్ల శ్రీనివాస్, బిక్షం,తదితరులు పాల్గొన్నారుఇందిరమ్మ ఇళ్లకువ్యక్తిగత పది లక్షల రుణాలకు మీ ఇనం, అసైన్డ్ భూములరక్షణకు మూడు దరఖాస్తులు చేసుకొని అధిక సంఖ్యలో రజకులు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

# బెదిరింపులకు పాల్పడుతూ, డబ్బులు డిమాండ్ చేస్తున్న విలేకరి పై కేసు నమోదు

## - బోనకల్ ఎస్సై మధుబాబు

**బోనకల్, డిసెంబర్ 26. నిజం చెపుతాం:బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేస్తున్న తేనే వెంకటి (విలేకరి) పై బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్సై మధుబాబు తెలిపారు. డిసెంబర్ 20 న సత్తుపల్లి కోర్టు పనిపై తన సహచరులతో వెళ్తున్న సమయంలో కోర్టు కు వెళ్లకుండా అడ్డు పడేందుకు గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన మాదినేని వీరభద్రరావు. ప్రోత్సాహంతో యర్రబోయిన సాయిచరణ్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా గొడవ పడేందుకు తవ ద్విచక్రవాహనం అడ్డు పెట్టి అసభ్యకరమైన భాషలో దుర్భాషలాడరని, ఇది ఇలా ఉండగా మరుసటి రోజు డిసెంబర్ 21 ఉదయం 10.00 గంటల సమయములో అదే మండలానికి చెందిన రిపోర్టర్ తెనే వెంకటి అనే వ్యక్తి ఉమ్మినేని రమేష్ ఇంటికి వచ్చి 50 వేలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడని, ఇవ్వకుంటే నీ అంతుమాస్తా అని బెదిరించినాడని, దీనిని దృష్టిలో పెట్టుకొని యర్రబోయిన సాయి చరణ్ అనే వ్యక్తిని తుపాకి బెదిరించానని ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు రాతలు వ్రాసి నాదగ్గర దౌర్జన్యముగా డబ్బులు గుంజాలని భౌతికంగా అంతమొందించాలని గ్రామస్తులను రెచ్చగొడుతూ... తప్పుడు వార్తలు వ్రాస్తున్న తేనే వెంకటి పై చర్యలు తిసుకోవాలని, అదేవిధంగా కోర్టు కు వెళ్లే సమయంలో ఇబ్బందులు గురి చేసిన మాదినేని వీరభద్రరావు,యర్రబోయిన సాయిచరణ్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.**

# ట్రెండ్ మార్చిన హరిదాసులు

## -కాలి నడకను వదిలి బండ్లపై బిక్షాటన
## -సందడి నెలకొన్న గ్రామాలు

చర్ల:డిసెంబర్ 26(నిజం న్యూస్)ఒకప్పుడు సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు హరిదాసులు తేగా సందడి చేసేవాళ్ళు...హరిదాసులు గుమ్మం గడప తొక్కితే చాలు ఎక్కడ లేని సంతోషాలు వెల్లువిరిచేవి...హరిదాసులు అడుగిడితే చాలు ఆ ఆనందం అంతా ఇంతా కాదనే చెప్పాలి.ప్రస్తుతం హరిదాసులు ట్రెండ్ మార్చారు.కాలానికి అనుగుణంగా తమ వ్యవహార శైలిని మార్చుకున్నారు.బండ్లపై వీధుల్లో తిరుగుతూ తమ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.వీరి ట్రెండ్ సెట్టర్ చూస్తున్న ప్రజలు సైతం హర్షిస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ కాలనీకి అనుగుణంగా తమ ట్రెండ్ మార్చుకున్న హరిదాసులు ప్రజల నుండి అభినందనలు అందుకుంటున్నారు....





# ఉచిత రక్త పరీక్షా శిబిరం నిర్వహించిన 212 బెటాలియన్

భద్రాచలం డిసెంబర్ 26 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం.2022 మరియు 2023లో ఎఫ్ఓబి పొత్కపల్లి మరియు డబ్బమార్కలను 212 బెటాలియన్లు సృష్టించారు, ఇది చత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రంలోని అత్యంత సున్నితమైన నక్సల్స్ ప్రాంతంలో కొత్తగా ప్రారంభించబడిన ఎఫ్ఓబి ఆఫ్ సిఆర్పిఎఫ్ కోబ్రాను అమిత్ షా సందర్శించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మరియు సిఆర్పిఎఫ్ యొక్క కార్యాచరణ విజయాలను ఈ క్రమంలో, రాకేష్ అగర్వాల్ ఐపీఎస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. 17/12/2024న ఛత్తీస్‌గఢ్ సెక్టార్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది ఆయన ఇచ్చిన సూచనల మేరకు సూరజ్‌పాల్ వర్మ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రేంజ్ ఆపరేషన్స్ కొంట, ఎఫ్ఓబి పోటకపల్లిలోని అన్ని గ్రామాలు మరియు 212 బెటాలియన్‌కు చెందిన దుబ్బమార్క ప్రాంతం, పాలచల్మ, అమపెంట, దుబ్బమార్క, తేటెమ్‌డగు, వేరం, వీరాపురం తదితర ప్రాంతాల చుట్టూ సుమారు 5 కిలోమీటర్లు. 22.12.2024న ఫీల్డ్ హాస్పిటల్ కిస్టారం సహకారంతో గ్రామీణ పురుషులు, మహిళలు మరియు పిల్లల రక్త నమూనాలు 22.12.2024న వారి



రక్తనమూనాలను సేకరించి వ్యాధిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఆహార పదార్థాలు, పండ్లు, మందులు తదితరాలను పంపిణీ చేశారు. రక్తంలో చక్కెర, మొత్తం కొలెస్ట్రాల్, హెచ్ డి ఎల్ ఎల్డిఎల్ , ఎస్ జి ఓ టి , ఎస్జిపిటి యూరిక్ యాసిడ్, హిమోగ్లోబిన్, న్యూట్రోఫిల్ వంటి వారి రక్తంలో లోపాలు కనుగొనబడ్డాయి. లింఫోసైట్లు, టిఎల్‌సి, ప్లేట్‌లెట్స్ కౌంట్, ఎంసివి, ఎంసిహెచ్, ఎమ్‌సిహెచ్‌సి మొదలైన వాటి గురించి వివరించి వారి ఆరోగ్యానికి సంబంధించిన వ్యాధులను నివారించేందుకు వైద్య సలహాలు కూడా అందించారు మరియు గ్రామస్తులు ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రోత్సహించారు గతంలో కూడా ఎప్పటికప్పుడు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని, వాటిని నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 241 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ జగ్తాప్, 212 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రహ్లాద్ కుమార్, 212 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రోహిత్ కుమార్, ఎఫ్ హెచ్ కిస్టారం మెడికల్ ఆఫీసర్ బి. నిఖిల్ కుమార్ మరియు పారామెడికల్ సిబ్బంది మరియు సైనికులు హాజరయ్యారు, ఈ పని చాలా అభినందనీయం మరియు దీపక్ కుమార్ వాస్తవ కమాండెంట్ 212 బెటాలియన్ సూచనల తెలియజేశారు.

# పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను విజయవంతం చేయండి...

## - సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్
## - వేకువ జామునే పంచాయతీ కార్మికుల జనులపాడు సమావేశం నిర్వహించిన సిఐటియు

భద్రాచలం డిసెంబర్ 26 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు రేపు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించనున్న టోకెన్ సమ్మెను ప్రతి గ్రామపంచాయతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. గురువారం వేకువజామునే 5 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులతో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి జలపాటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి ఏజే రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే అప్పటి కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని గుర్తు చేశారు. అధికారం చేపట్టాక ప్రభుత్వ పెద్దలు గత పాలకుల విధానాలనే అవలంబిస్తూ పంచాయతీ కార్మికుల పట్ల వివక్షత చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో అరెస్టులు ఉండవని ప్రకంబాలు పలికిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక అక్రమఅరెస్టులకుపాల్పడుతున్నారని ఆరోపించారు.గత పది ఏళ్లుగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు రేపు రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నామని ఈ సమ్మెతో ప్రభుత్వం దిగి రాకపోతే నిర్వాదిక సమ్మె కూడా వెనకాడమని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం పెద్దలు పంచాయతీ కార్మికులతో చర్చించి ఉద్యోగ భద్రతతో పాటు జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జండాలకు అతీతంగా కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని ఏజె రమేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి



సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు నేకరికంటి నాగరాజు పారేల్లి సంతోష్ కుమార్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం క్వార్టర్ పై ఎమ్ఆర్పి కంటే 40 నుండి 50 రూపాయలు ఎక్కువ అమ్ముతున్న వ్యాపారులు...

## -ప్రజలను ఆర్థికంగా,ఆరోగ్య పరంగా దెబ్బతీస్తున్నా పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు.
## -ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే షాపులను బందు పెడతాం..
## -న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ.

బయ్యారం:డిసెంబర్. 26.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో 250 బెల్టు షాపులను నడిపిస్తూ మద్యం వ్యాపారులు అడ్డూ అదుపూలేని దోపిడీకి పాల్పడుతున్నారని,ఒక్కో క్వార్టర్,బీరు సీసాలపై ఎమ్మార్పీ ధర కంటే 20నుండి 30 రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని,బెల్టు షాపులవాల్లు దీనిపై మరో 20 రూపాయలు వసూలు చేస్తున్నారని సిపిఐ(ఎమ్ఎల్ ) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ ఆరోపించారు. ఈరోజు కంబాలపల్లిలో బెల్టు షాపులను రద్దు చేయాలని కోరుతూ మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మురళీకృష్ణ ప్రసంగిస్తూ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా బయ్యారం గార్ల మండలాల్లో మద్యం



వ్యాపారులు సిండికేట్ గా మారి ప్రజలను విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారని,గ్రామాల్లో క్వార్టర్ బాటిల్ కు ఎమ్మార్పీపై అదనంగా 50రూపాయల వరకు వసూలు చేస్తున్నా జిల్లా లోని ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవటంలేదని అన్నారు. తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి మధ్యాన్ని ఎమ్మార్పీ ధరకే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బయ్యారం మండలంలో 250 బెల్టు షాపులు నడిపిస్తూ రోజూ ఆటోలతో బే ఫికర్ గా వాటికి




మద్యం సరఫరా చేస్తున్నారని,లైసెన్స్ షాపులోనే ఒక్కో క్వార్టర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే 25 రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని అన్నారు.మద్యం వ్యాపారుల అక్రమ దోపిడీని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేకపోతుల నాగేశ్వరరావు,బానోత్ నర్సింహ, గంగారపు బిక్షపతి, చింతా క్రిష్ణ, చంద్రయ్య, భూక్యా రాము,కుక్కమూడి జనార్దన్, పూనెం వెంకటేశ్వర్లు కంబాలపల్లి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘానికి సంఘీభావం తెలిపిన బానోతు శంకర్ నాయక్

## - 21 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు.
## - 5 నిమిషాలలో మా సమస్యను పరిష్కరిస్తానని చెప్పి సంవత్సర కాలం గడుస్తుంది.
## - సీఎం సారు మా సమస్యను పరిష్కరించి మా జీవితాల్లో వెలుగులు నింపండి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,( నిజం న్యూస్).గత 21 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులని రెగ్యులర్ చేయాలని మాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మేము రకరకాల కారణాల రీత్యా అప్పుడు మేము సమగ్ర శిక్ష ఉద్యోగులకి న్యాయం చేయలేకపోయాం. ఇప్పుడు మీరు ఇచ్చినటువంటి మాట ప్రకారం ఎలాంటి రాజకీయ



ద్వేషాలకు పోకుండా రాష్ట్రంలో ఉన్న 19వేల పైచిలుకు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మీరు మాట ఇచ్చి ఉన్నారు. ఆ మాట ప్రకారం నిలబడండి. ప్రజాపాలన అంటున్న మీరు ఇలాంటి విద్యవంతులు అందరూ రోడ్డుమీద పడి ధర్నా చేస్తుంటే విద్యా వ్యవస్థ కుంటుపడే పరిస్థితి కనబడుతోంది. పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గరికి వస్తున్న ఈ సమయంలో రాజకీయ ద్వేషాలకు పోకుండా వారికి ఇచ్చిన మాట మీద మీరు ఉండి వారి సమస్యలని ఐదు నిమిషాల్లో పరిష్కరిస్తారన్న సీఎం రేవంత్ రెడ్డి వారి సమస్యను ఐదు నిమిషాల్లో పరిష్కరిస్తానని చెప్పి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ వారి సమస్య అలాగే ఉంది. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత మీదే. ఒక అన్నగా ముందుండి ఆడబిడ్డ లేక సమస్యల్ని పరిష్కరించి సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని సీఎం ని కోరారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న రాష్ట్ర నాయకులు ఖాదర్ నవీన్ 16 కేజీబీవీల ప్రత్యేక అధికారిని వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 26 నిజం చెబుతాం గూడూరులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా, నియోజకవర్గ ముద్దుబిడ్డ తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు, రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ గారు, పెద్దలు గౌరవనీయులు శ్రీ ఏపూరి రవీందర్ రెడ్డి గూడూరు మాజీ ఎంపీపీ%డ% సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ గారు, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా గారు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య గౌడ్, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, మండల నాయకులు చల్ల వెంకట్ రెడ్డి, పెద్ద కాసుల కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, రాములు తండ మాజీ సర్పంచ్ గోదాసి వెంకన్న, %చీ×ుఖ% మండల అధ్యక్షులు ముత్యం రవి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కోర్ర దేవ, హెచ్ శివ, మండల మల్లేష్ యాదగిరి, గొడుగు మునేష్, వాంకుడోత్ బాలు, దోమ సతీష్, ఎండి ఖదీర్ మూడు మహేష్, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యత, సైబర్ క్రైమ్ పైన అవగాహన తప్పనిసరి బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్

చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 26(నిజం చెపుతాము ) ఈరోజు వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య యు. బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరై అనంతరం అయన మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్




సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం చెన్నారావుపేట ఎస్. బి. ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్, పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీ కృష్ణ, వెంకటరామ్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్. పి. టి. సి జున్నుతాల రాంరెడ్డి, ఎస్. బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్ సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు మమత, సరోజ, యమున, స్పందన మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ప్రజల కోసం అనుక్షణం పరితపించే నాయకుడు

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కమ్మలు





గూడూరు ప్రతినిధి డిసెంబర్ 26 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో ని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినటువంటి కోతుల బెడద ను పూర్తిగా నీ వరించడంలో సక్సెస్ అయినందుకు గూడూరు రెడ్డి సంగం ఆధ్వర్యంలో గూడూరు గ్రామపంచాయతీ ప్రజల కోసం అనుక్షణం పరితపించే నాయకుడు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంకుడోత్ కొమ్మాలు నాయక్ ని శాలువాలతో సత్కరించారు ఈ రోజు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బేరం శ్రీపాల్ రెడ్డి గారు బాధ్యతలు స్వీకరించే ఇవ్వటికి ఒక సంవత్సరం పైన అవుతున్న సందర్భం గా ఈ రోజు రెడ్డి సంగం ఆధ్వరాయం లో లిగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి ని శాలువాలతో సన్మానించి సత్కరించారు...నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్గా ఎడ్ల నరేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినందుకు ఈరోజు రెడ్డి సంఘం ఎడ్ల నరేష్ రెడ్డిని శాలువాలతో సన్మానించి సత్కరించారు

## భారత కమ్యూనిస్ట్ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 26(నిజం చెపుతాము ) చెన్నరావుపేట మండల కేంద్ర%శీ%లో భారత కమ్యూనిస్ట్ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి జెండా ఆవిష్కరణ పార్టీ జిల్లా సమితి సభ్యులు మునిషేర్ ఆవిష్కరణ చేశారు మునిషేర్ మాట్లాడుతు చెన్నారావుపేట్ కమ్యూనిస్ట్ లకు కంచు కోట అని పార్టీ ప్రతిష్ట కు కృషి చేసి న అమరవీరులకు నివాళులు అర్పించారు సి పి ఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి మాట్లాడుతు దేశంలొ పార్టీ అభివృద్ధి పోరాటం చేసిన త్యాగ ధనుల పోరాట కృషిని ఆదర్శంగా తీసుకొని పని చేయాలిఅని పేర్కొన్నారు ఈ సమావేశంలో సి పి ఐ మండల సహాయ కార్యదర్శి నర్సింహా మండల కమిటి సభ్యులు కూతురు దామోదరరెడ్డి గట్ల కృష్ణయ్య ముదురు కట్టయ్య జన్ను సమ్మయ్య బొంత కొమురయ్య కేశాలు హమాలీ సంగం కార్మికులు పాల్గొన్నారు



## పట్టణంలో వేం నరేందర్ రెడ్డిజన్మదిన వేడుకలు..



### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, డా.భూక్యా మురళీ నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యసలహాదారు(ప్రజావ్యవహారాలు)వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథిగాపాల్గొన్నమహబూబాబాద్ శాసనసభ్యులు, డా.భూక్యా మురళీ నాయక్.కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు.వేం నరేందర్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మంలో ఒక కార్యక్రమానికి హాజరై 12:30 కు మహబూబాబాద్ సమావేశానికి చేరుకున్న ఎమ్మెల్యే .ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్,పట్టణ అధ్యక్షులు,జిల్లా మైనార్టీ నాయకులు,వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, యూత్ అధ్యక్షులు, జిల్లా మహిళా నాయకురాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 26 నిజం చెబుతాం గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా గూడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లిమండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టా వెంకన్న. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి. మండల నాయకులు సతీష్ రావు. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మహబూబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్ టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి





### -జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి రాములు

తొర్రూరు డిసెంబర్ 26(నిజం చెప్పుతాం)ఆయిల్ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని ఆయిల్ ఫెడ్ అధికారి సిహెచ్. రాములు కోరారు. జిల్లాలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనలో ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ జిల్లాలో 8500 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు ఉందని, 300 పై చిలుకు ఎకరాల్లో పంట (కోతకు) దిగుబడికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏడాది లక్ష మొక్కలను రైతులకు అందించడం జరిగిందని,హరిపిరాలలో ఉన్న నర్సరీలో 4లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. డీడీలు కట్టిన రైతులు పామ్ ఆయిల్ మొక్కలను తీసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ విస్తరణకు ఆయిల్ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఆయిల్పామ్ సాగులో చీడపీడలు, వర్షాలు, కోతులు, అడవి పందులు, గాలివానలతో ఎలాంటి నష్టం ఉండదన్నారు. అలాగే ఆయిల్ పామ్ తోటలో అంతర పంట లను సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు పండించిన వీటి గెలల విక్రయాల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. తొర్రూరు శివారు గోపాలగిరి గ్రామంలో పరిశ్రమ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఫ్యాక్టరీ వరకు పంట రవాణా ఖర్చులను పూర్తిగా టీఎస్ ఆయిల్ఫెడ్ భరిస్తుందని తెలిపారు. ఈ పంటకు చీడపీడలు, కోతుల బెడద దొంగల బెడద లేదని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందాలని కోరారు. మూడేళ్లు కష్టపడితే కొన్ని ఏళ్ల పాటు దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చర్లపాలెం క్రీస్తు సంఘం లో... ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తొర్రూర్ డిసెంబర్ 26 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, చర్లపాలెం గ్రామంలో, గల, ఏసుక్రీస్తు సంఘం, (చర్చి యందు), ఘనంగా, క్రిస్మస్ వేడుకలను, నిర్వహించుకున్నామని, తొర్రూరు డివిజన్, ఎఫ్ఎసిఎస్, అధ్యక్షుడు, ధర్మారపు డేవిడ్ రాజ్, తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డివిజన్ కేంద్రంలో గల, క్రిస్టియన్, సోదర సోదరీమణులు, సకుటుంబ సపరివారపరంగా, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకను, ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు, ఆ యేసు ప్రభు చల్లని దీవెనలతో, తెలంగాణ ప్రజలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరుల, పంటల తో, వర్ధిల్లాలి, అని, యేసు నాధుని, ప్రార్థిస్తున్నామని చెప్పారు, తదుపరి, చర్చిలో పాల్గొన్న, క్రిస్టియన్, కుటుంబ సభ్యులందరి ఆధ్వర్యంలో, కేక్ ను కట్ చేసి, స్వీట్ లను, పంచి పెట్టడం జరిగింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో, తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, పలు గ్రామాలకు, చెందిన,, ఏసుప్రభు, ప్రేమికులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.

## ఈనెల 28న కొత్తగూడెంలో జరుగు సదస్సును జయప్రదం చేయండి

### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మానుకోట జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,( నిజం న్యూస్).సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సరికొత్త రివిజనిజం కు వ్యతిరేకంగా జరిగే సదస్సును రాష్ట్రంలోని పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ. ఈ సదస్సుకు సంబంధించిన పోస్టర్ను ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదర్ పాల్గొని మాట్లాడుతూ. దేశంలో. రాష్ట్రంలో రివిజ నిజానికివ్యతిరేకంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అనేక సంవత్సరాలుగా అంతర్గతంగా పోరాడుతూ వస్తుంది. ఇదే క్రమంలో విప్లవకారులుగా నటిస్తూ లోపల రివిజినిస్టు భావాలను ప్రదర్శిస్తూ సో కాల్డు విప్లవకారులుగా కొందరు చలామణి అవుతున్నారు. ఇలాంటి రీజనస్టు విప్లవకారులను ప్రజలు తిరస్కరించాలని. వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కె బాబన్న. ఉపేందర్. కే భాస్కర్ రెడ్డి. పి వై ఎల్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు లేని పోరాటం లేదు...

### - భారత్ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు

### - సిపిఐ ఆవిర్భావదినోత్సవ వేడుకలో జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి.



తొర్రూరు డిసెంబర్ 26(నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జండాను తొర్రూర్ మండలంలోని విశ్రాంతి భవనం యందు అరుణ పథకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆపట్టి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం,పున్నావురాయిలర్ పోరాటం,తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్దలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శాతం ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి బి విజయ సారథి అనంతరం సిపిఐ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్,నాయకులు మండల నాయకులు గణపురం లక్ష్మణ్,వీరన్న, యం.వెంకన్న యం.యాకయ్య, ఐలయ్య,బిక్షపతి, సోమన్న చంద్రయ్య, మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి కాంటాలు పెట్టి రైతులను ఆదుకోవాలి



తొర్రూరు డిసెంబర్ 26(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అన్నారం వెళ్లే మార్గంలోని స్థానిక పిఏసిఎస్ కార్యాలయం పక్కన పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కేంద్రానికి చుట్టుపక్కల నుండి రైతులు తమ వరి ధాన్యాన్ని తీసుకువచ్చి నెల రోజులు అవుతున్నప్పటికీ అధికారులు స్పందించక పోవటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రానికి వరి పంటను అమ్ముకోవడానికి తీసుకువచ్చి నెలరోజుల అవుతున్నప్పటికీ కాంటాలు పెట్టకపోవడంతో కొనుగోలు కేంద్రంలో అధికారుల కోసం పడి గాలిపులు కాస్తున్నామని గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ధాన్యం మొత్తం మొలకలు ఎత్తడం జరిగిందని ఆవేదన చెందుతూ మొలకలెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటదో కొనదో అని బాధపడుతున్నామని తెలుపుతూ,ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరి ధాన్యానికి తక్షణమే కాంటాలు పెట్టి సంబంధిత మిల్లర్లకు తరలించి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరడం జరిగిందన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి



ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: తేది :26.12.2024 అనగా ఈ రోజున మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ములుగు జిల్లా,ఏటూరునాగారం మండలంలోని వివిధ గ్రామాల వారికీ ఆలం సుష్మ 32500/- రూపాయలు,పూజారి చిన్ని 60000/-రూపాయలు, బట్టు లక్ష్మయ్య 47500/-రూపాయలు, దుర్గం జ్యేష్మ 17000/-రూపాయలు, జాడి రజిత 19000/-రూపాయలు మొత్తం 208500/-రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అప్సర్ పాషా,మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు చెన్నేం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ చేసుకుంటూ, సమ్మెను కొనసాగిస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు



## - మహంకాళి వీరన్న, ఎస్ఎస్ ఏ మానుకోట జిల్లా అధ్యక్షుడు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,( నిజం న్యూస్). సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుఈరోజు సమ్మెలో భాగంగా బతుకమ్మ ఆటలాడుతూ, సమ్మెను కొనసాగించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిలో బతుకమ్మ పండుగ అనేది ఒక భాగం కాబట్టి ఆ గౌరమ్మ తల్లి సీఎం రేవంత్ రెడ్డి మనసు కరిగించి మాకు న్యాయం జరిగేలాగా చూడాలని బతుకమ్మ సంబరాలు చేస్తూ గౌరమ్మ తల్లిని సమగ్ర శిక్ష ఉద్యోగులు వేడుకున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర మా సమగ్ర శిక్ష ఉద్యోగులపై జాలి చూపించి ప్రజాపాలన అందిస్తున్న మీరు మా వైపు కూడా చూసి మా పన్నెండు వేల కుటుంబాల్లో వెలుగు నింపాలని చెప్పేసి మానుకోట జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు మహిళలంతా బతుకమ్మ పండుగ ఆడుతూ వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులు 16 కేజీబీవీల ప్రత్యేక అధికారినిలో విమల, ప్రభావతి, మంజుల, సుకన్య, స్వాతి, వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు ఖాదర్, వీరన్న, భాస్కర్, ప్రభాకర్ , నవీన్ తదితరులు.

# రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 26. జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరగని పోరాటం చేస్తూ ఆ రాష్ట్రంలో అతి పెద్ద పాత్రికేయ సంఘంగా ఉన్న డీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభను జనవరి.10.2025 శు క్రవారం నాడు, కరీంనగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర డీజేఎఫ్ శాఖ ఆధ్వర్యంలో.. నిర్వహించనుండటం సంతోషించదగ్గ విషయం. ఈ సభకు ప్రతీ డీజేఎఫ్ సభ్యులు,సంఘ రాష్ట్ర,జిల్లా,మండల నేతలతోపాటు ప్రతీ పాత్రికేయుడు అత్యధిక సంఖ్యలో హాజరై మద్దతు ఇవ్వవల్సిందిగా.. పేరుపేరునా మనవి.ఈసభను ఉద్దేశించి గురువారంరోజు చెన్నూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.. జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మోటపల్కుల వెంకట్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు.కోల శ్రీనివాస్.ఆదేశాలమేరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

# వేం నరేందర్ రెడ్డి జన్మదిన కార్యక్రమానికి హాజరుకాని ఎంపీ. డోర్నకల్ ఎమ్మెల్యే..

- ఎంతో అట్టహాసంగా గత రెండు రోజుల నుండి వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలకు సంబంధించి అన్ని గ్రూపులలో పోస్టు పెట్టిన అంజయ్య.
- కాగా 26వ తేదీన వేం నరేందర్ రెడ్డి జన్మదినానికి రాలేకపోయినా ఎంపీ. డోర్నకల్ ఎమ్మెల్యే.
- ఎంతో అట్టహాసంగా చేద్దామనుకున్నా వే0 నరేందర్ రెడ్డి జన్మదిన%శీ% పట్టుమని 100 మంది కూడా పార్టీ కార్యకర్తలే గాని, ప్రజలే కానీ రాని వైనం.
- సుమారు 2000 మందికి అన్న దానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు పదేపదే చెప్పారు.




- స్టేజి మీదకి పిలిచిన రెండవ శ్రేణి నాయకులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలపటం మాట దేవుడు ఎరుగు. కార్యక్రమ నిర్వాహకు డైన అంజయ్యను పొగడటం మొదలుపెట్టారు.
- మానుకోట ఎమ్మెల్యే ఖమ్మంలో ఒక కార్యక్రమానికి హాజరై 12 గంటల30 నిమిషాలకు స్టేజి మీదకు రావడం జరిగింది. వచ్చిన వెంటనే కేకును కట్ చేసి పది నిమిషాల్లోనే వెళ్లిపోవడం జరిగింది.
- రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లలో చైర్మన్ అభ్యర్థిగా ఉండాలని ఇదంతా అంజయ్య చేస్తున్నాడని పార్టీ కార్యకర్తలు గుసగుసలాడాటం వినిపించింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,( నిజం న్యూస్). ఈనెల 26వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మహబూబాబాద్ కొత్త బజారులోని అంబేద్కర్ విగ్రహం పక్కన టెంట్లు వేసి ఉదయం 10 గంటలకు కార్యక్రమం మొదలవుతుందని నిర్వాహకులు ప్రకటించారు. సమావేశానికి మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే, డాక్టర్ భూక్య మురళి నాయక్, తదితరులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. కానీ మధ్యాహ్నం 12:3%శీ% అయినా కూడా ఏ ఒక్క నాయకుడు స్టేజి మీదకి రాలేదు. మానుకోట ఎమ్మెల్యే వేరొక కార్యక్రమానికి ఖమ్మం వెళ్ళి నట్లు తెలిసింది. ఇకపోతే జిల్లా అధ్యక్షుడు జిన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి పేరే ఊసుకైనా కనిపించలే. స్టేజి మీదికి పిలిచి మాట్లాడించిన రెండవ శ్రేణి నాయకులు ప్రతి ఒక్కరూ వే%శీ% నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం మర్చిపోయి అంజయ్య ను పొగడటమే సరిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి మహబూబాబాద్ లో నియోజకవర్గం, ఎంపీ నియోజకవర్గం, డోర్నకల్ నియోజకవర్గం అన్నిటిలో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల గెలవడం జరిగింది. అయినా వేం నరేందర్ రెడ్డి జన్మదినానికి పట్టుమని 100 మంది కూడా రాకపోవడంతో సభ వేలవేల పోయిందని, నిర్వాహకులు జన సమీకరణ కూడా చేయలేకపోయారని సభలో పలు విమర్శలువినిపించాయి.అంజయ్య ఈ సభ నిర్వహించడానికి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ అభ్యర్థిగా ఉండాలని తన మనసులోని కోరిక అని కాంగ్రెస్ కార్యకర్తలు బాహటంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు రావని ఎక్కడో బయట నుండి వచ్చిన వారికి పదవులు వస్తాయని కార్యకర్తలు గుసగుసలాడటం వినిపించింది. 2000 మంది కి అన్నదాన కార్యక్రమం ఉన్నదని చెప్పిన నిర్వాహకులు మొత్తం చూస్తే 100 మంది కూడా లేని పరిస్థితి. 12:30 కు వచ్చిన మానుకోట ఎమ్మెల్యే రాగానే స్టేజి పైకి ఎక్కి నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేకును కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, పక్కనే ఉన్న పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ పరిస్థితిని చూసిన అంజయ్య కార్యక్రమాన్ని నిర్వహించింది నేనైతే ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రెస్ మీట్ లో నన్ను కాదని మాట్లాడటం ఏమిటనీ తన మిత్రుల వద్ద వాపోటం వినిపించింది. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ నాయకులు, డోర్నకల్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హరి హర పుత్ర అయ్యప్పస్వామి మలధారణ స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానం

ఏటూరునాగారం(రామన్నగూడెం) డిసెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రామన్నగూడెం గ్రామంలో ని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ హరిహర అయ్యప్ప స్వామి కుటీర మలధారణ స్వాములు గురువారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురు స్వామి అల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి విగ్రహానికి గురువారం రోజున తెల్లవారుజామున అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములతో పాటు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అయ్యప్ప స్వాముల మహా అన్నదాన కార్యక్రమానికి అశేష జనం రావడంతో ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి శరణుఘోష తో మార్మోగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమం లో గురు స్వామి అల్లి శ్రీనివాస్, స్వాములు సాంగోజు మాధవచారి, బొల్లే ఆదినారాయణ,గార మహేష్, ఆకుల రంజిత్, అల్లి రంజిత్, బొల్లే అర్జున్, పల్లా మహేష్, కుమారస్వామి, సురేష్, రమేష్ ,తదితర మలధారణ స్వాములతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# చీర్లవంచ గ్రామంలో మెగా ఉచిత వైద్య శిభిరం

తంగళ్లపల్లి, డిసెంబర్ 26, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామములో అశ్వినీ హాస్పటల్ వారి సౌజన్యంతో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిర పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల కన్సెన్సీ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, ఈ వైద్య శిభిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి అవసరం ఉన్న ఉచిత మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడంలో సహకరించిన వైద్యులను, స్వచ్ఛంద సంస్థ ప్రతీనిధులను అభినందించిన కేకే, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉధ్యమ కాలం నుండి చీర్లవంచ గ్రామానికీ నాకు అవినావ భావ సంబంధం వుందని మీ సాదక బాధకాలు తెలుసు కాబట్టే మీకు అండగా ఉండడానికి మీ ఉరికొచ్చిన, వైద్యం చేసుకోడానికి పట్టణానికి వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలుసు, అందుకే ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, డాక్టర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతొజు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగు మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం, గంగు కొండయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు రాము, జలంధర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మునిగల రాజు, తిరుపతిరెడ్డి, బాలసాని శ్రీనివాస్, ప్రశాంత్, మహిపాల్, చర్లవంచ గ్రామ శాఖ, అశ్వినీ హాస్పటల్ డాక్టర్ల బృందం పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు వ్యతిరేకంగా వివిధ దినపత్రికల్లో కొన్ని ప్రతికూల వార్తలుప్రచురితమవుతున్నట్లు గుర్తించింది

ఏటూరునాగారం డిసెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈ విషయంలో, అన్ని బదిలీలు,పదోన్నతులు వెబ్ ఆపరేషన్ల ద్వారా జరిగాయి, కమిషనర్ గిరిజన సంక్షేమ కార్యాలయంలో కేంద్రీకృతమై ఉన్నాయి.ప్రస్తుతం ఉన్న ఖాళీలపై 70 శాతం పదోన్నతులు కల్పించడంపై తదుపరి ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు, ఈ విషయంలో, తదుపరి చర్యలు తీసుకోవడానికి కమిషనర్ గిరిజన సంక్షేమ కార్యాలయం నుండి వివరణ కోరారు.కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల నియామకాలకు సంబంధించి ప్రధాన కార్యాలయం మార్గదర్శకాలుగా మాత్రమే తీసుకోబడుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై డిప్యూటీ డైరెక్టర్ చక్కగా స్పందిస్తూ చాలా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించారు మరియు ఐటీడీఏ గా మేము పెండింగ్ సమస్యలపై దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నాము మరియు మిగిలినవి కూడా రాబోయే వారాల్లోక్రమబద్ధీకరించబడతాయి. పెండింగ్‌లో ఉన్న మరిన్ని సమస్యలను మా దృష్టికి తీసుకురావడానికి ప్రోత్సహించడం మంచిది, ఈ క్రిందివిధంగాపరిష్కరించడానికి ప్రయత్నిస్తాము

# ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాల వేడుకలు ప్రారంభం

## - అరుణ పతకాన్ని ఆవిష్కరించిన ధనుంజయ నాయుడు

నెరేడుచర్ల్ డిసెంబర్26 నిజం చెపుతాం న్యూస్: సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాలను అరుణ పతాకాన్ని ఆవిష్కరించి నేరేడుచర్లలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రారంభించారు.. సిపిఐ సుదీర్ఘమైన పోరాటాలతో భారత స్వాతంత్రం తరువాత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా పని చేసిందని హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలు కొట్టి భారత యూనియన్ లో విలీనం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిందని భూ సంస్కరణలను ఎజెండాలోకి తెచ్చి భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం పోరాడి సాధించిందని ఆయన అన్నారు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న దేశ స్వతంత్రం ఈరోజు అంబానీ అధానీ ల పాలవుతుందని కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పనంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టబెడుతోందని దేశంలో ఆర్ఎస్ఎస్ నియంత్రణలో ఉన్న బిజెపి ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్నదని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు రంగానికి అమ్మివేస్తుందని పౌర హక్కులను కలరాస్తున్నదని నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నదని కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించకున్న సౌకర్యాలు హక్కులు రిజర్వేషన్లు వీటిని రద్దు చేస్తున్నదని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోయిందని రాజ్యాంగ సంస్థలు తమ పార్టీ అనుబంధ సంఘాలుగా మార్చి అధికార చేస్తున్నదని వీటికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు ఐక్య ఉద్యమాలు చేయాల్సి ఉన్నదని అందువల్ల సిపిఐ కార్యకర్తలు గర్వకారణ మైన గత చరిత్రను గమనంలో ఉంచుకుని ప్రజా సమస్యల మీద సమరశీల పోరాటాలు నడపాలని అందుకొరకు విశాలమైన వామపక్ష ప్రజాతంత్ర సెక్యులర్ ఐక్యత సాధించాలని భారతదేశాన్ని ఫాసిస్టుల నుండి రక్షించుకోవాలని ఆయన కోరారు కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మిఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడుకొమ్మరాజు వెంకట్, కత్తి వెంకటరెడ్డి గైగుళ్ళ శ్రీరాములు, వినయ్, పైకే భరత్ పానుగంటి మహేష్, బెజవాడ ధనమూర్తి, కల్లూరు సైదాచారి, ఉల్లెందుల దుర్గయ్య పాల్గొన్నారు

